# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 6, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


2 లో..



## నేడే కొండగట్టు అంజన్న
# చిన్న జయంతి

**మల్యాల ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం బుధవారం హనుమాన్ దీక్ష పరులతో పోటెత్తింది. నేడు చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి హనుమాన్ దీక్షలు స్వీకరించిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయాల అభివృద్ధిలో భాగంగా సిఎం కేసీఆర్ కొండకు వచ్చిన నేపథ్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న చిన్న హనుమాన్ జయంతి వైభవంగా ఆలయంలో ఏర్పాటు చేశారు.

వేలాదిగా తరలివస్తున్న అంజన్న భక్తులు
కొండపై దీక్ష స్వాములతో రద్దీ
సిఎం రాకతో మారిన సీన్



## బాబు జగ్జీవన్ రామ్
# సేవలు దేశానికి ఆదర్శం

2లో...




### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 04 : 41








## గ్రూప్స్ పేపర్ లీకేజీ లింక్‌లపై
# సిట్ దూకుడు



2 లో..

- విపక్ష నాయకుల ఆరోపణల్లో నిజానిజాలకై లోతుగా ఎంక్వయిరీ..?
- మల్యాల మండలంలో 2వ రోజు కొనసాగిన దర్యాప్తు
- లింకు దొరికేంత వరకు దూకుడే







# నేడే కొండగట్టు అంజన్న చిన్న జయంతి





మొదటి పేజి తురువాయి..

**మల్యాల, ప్రభాత వార్త:** అధికార యంత్రాంగంతో పాటు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వల్ల ఆలయంలో ఉత్సవాల ఏర్పాటు ఘనంగా నిర్వహించాలన్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ఘనంగా చేశారు. కాగా నేడు స్వామి వారి పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు నిర్వహించగా భక్తులకు సకల ఏర్పాట్లను చేపట్టారు. వేసవి ఎండలు దృష్ట్యా దీక్షలు స్వీకరించిన స్వాములు సాయంత్రం నుండి కాలినడకన వివిధ వాహనాల ద్వారా కొండ పైకి వేలాదిగా చేరుకుంటున్నారు. అంతేకాకుండా మెట్ల దారి గుండా మొక్కులు ఉన్న భక్తులు కూడా కొండపైకి చేరుకుంటున్నారు. గురువారం హనుమాన్ చిన్న జయంతి ఉన్నందున ఇదే రోజు దీక్షలు విరమించుకోవాలని స్వాములు ఎంతో భక్తిశ్రద్ధలతో దీక్షలు స్వీకరించిన భక్తులు వేలాదిగా కొండపైకి తరలివస్తున్నారు. దీక్షస్వాములు రద్దీ వల్ల కొండగట్టు ఇరువైపులా ఎటు చూసినా కాషాయం అయింది. అంతేకాకుండా వేలాది మంది అంజన్న భక్తులు దీక్షలు స్వీకరించి వందలాది మీటర్ల నుండి కాలినడకన జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణలతో కొండగట్టు పైకి చేరుకుంటున్నారు. బుధవారం రాత్రి ఆలయం కి పెద్ద ఎత్తున దీక్ష స్వాములు చేరుకోవడం ప్రారంభం కావడంతో మధ్యాహ్నం వరకు ఖాళీగా ఉన్న అధికారులంతా అప్రమత్తం అయ్యారు. ఆలయానికి స్వామిని దర్శించుకోవడంతో పాటు తమ మొక్కులు చేయించుకోవడం కోసం వందలాది కిలోమీటర్ల నుండి దీక్ష స్వాములు కాలినడకన చేరుకోవడంతో పాటు అంజన్న సన్నిధిలో ఒక రోజు నిద్ర తీసి తమ మొక్కులను చెల్లించుకోవాలని పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతేకాకుండా పలువురు దీక్షస్వాములు కాలజ్ఞానంతో పాటు సైకిళ్ళ పై హనుమాన్ దీక్షజెండాలతో కూడా కొండపైకి వచ్చి జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ చేరుకున్నారు. ఇదిలా ఉండగా గురువారం రోజు జరిగే చిన్న హనుమాన్ జయంతి పురస్కరించుకుని పెద్ద ఎత్తున అంజన్న భక్తులు కొండపైకి చేరుకునే అవకాశం ఉన్నందున పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. దానికి తగ్గట్లుగా వాకీటాకీలతో ఎక్కడ ఇబ్బందులు కలగకుండా పోలీసులు దేవస్థానం అధికారులతో సమన్వయంతో ఏర్పాట్లు జరుపుతున్నారు. బుధవారం రాత్రి వరకు సుమారు ఒక లక్ష మంది చేరుకునే అవకాశం ఉండగా చిన్న హనుమాన్ జయంతి గురువారం జరుగుతున్నందున సుమారు రెండు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నారు.

# గ్రూప్స్ పేపర్ లీకేజీ లింక్ లపై సిట్ దూకుడు

మొదటి పేజి తురువాయి..

మల్యాల ప్రభాత వార్త: టిఎస్పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ ఘటనలో లింకులపై విచారణకు మల్యాలకు వచ్చిన సిట్ అధికారులు బుధవారం కూడా రహస్యంగా విచారణ జరిపింది. ప్రధానంగా టిఎస్పీఎస్సీ పేపర్ లీక్ లతో కాంగ్రెస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు చేసిన ఆరోపణలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. విపక్షాలు ఆరోపణలో వాస్తవాలపై నిగ్గు తేల్చేంత వరకు అధికారులు వివిధ కోణాలలో విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా పేపర్ లీకేజీ కేసులో ఏ 2 నిందితుడు రాజశేఖర్ రెడ్డి మల్యాల మండలం తాటిపల్లికి చెందిన వాడు కాగా, కేటిఆర్ పిఏ తిరుపతి కూడా పోతారం గ్రామానికి చెందినవారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి రాష్ట్ర చీఫ్ లు చేసిన ఆరోపణలపై ఈ కేసులో ఆధారాలను రాబట్టేందుకు ఆరోపణలో నిజాలను తేల్చేందుకు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. మండలంలో పెద్ద ఎత్తున అభ్యర్థులు అర్హత సాధించారని వచ్చిన ఆరోపణల దృష్ట్యా సిట్ అధికారులు ఏకంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పరీక్షకు హాజరైన వారి జాబితాతో పాటు అర్హత సాధించిన వారి వివరాలతో వచ్చి సంబంధిత పరీక్ష రాసి అభ్యర్థులను పిలిపించుకుని విచారణ చేపడుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం నుండే మల్యాల మండలం గ్రూప్ - 1 పరీక్ష రాసిన అభ్యర్థులకి ఫోన్ చేసి వారి ద్వారా వివరాలను రాబట్టారు. అంతేకాకుండా పరీక్ష రాసిన పత్రాల



ఆధారంగా అభ్యర్థులను వారి సామర్థ్యాన్ని మరోసారి ప్రశ్నించిన సమాధాన్ని రాబట్టినట్లు తెలిసింది. అభ్యర్థులకు ఉన్న పరిచయాలు ఈ కేసులో ఉన్న నిందితునికి, బంధువులకు, అభ్యర్థులకు, స్నేహితులకు మధ్య ఏమన్నా సంబంధాలు ఉన్నాయా అన్న కోణంలో అధికారులు విచారణ జరిపారు. జగిత్యాల జిల్లాలోనే అందులో మల్యాల మండలంలోని టిఎస్పీఎస్సీ పరీక్ష పత్రాల లీకు లింకు ఉన్నాయన్న విపక్షాల తీవ్ర ఆరోపణల దృష్ట్యా సిట్ దీన్ని ఎలాగైనా లింకు గుట్టు రట్టు చేయడానికి పకడ్బందీగా వ్యవహరిస్తోంది. ఇప్పటి వరకు మండలంలో సుమారు 40 మంది పరీక్ష రాసిన అభ్యర్థులను విడివిడిగా ఎంక్వైరీ చేసిన సిట్ అధికారులు, మరో రెండు రోజులు కూడా లీకేజీ సూత్రదారులపై లోతుగా విచారణ జరిపి నివేదిక అందించనున్నట్లు తెలిసింది. లీక్ డొంక దొరికేంత వరకు సిట్ ప్రత్యేక బృందాలు మరో దఫా కూడా మండలానికి రానున్నట్లు తెలుస్తోంది. కాగా సిట్ అధికారులు సుమారు 200 మంది అభ్యర్థుల ఫోన్ నంబర్లు వారు రాసిన పరీక్ష పత్రాల తో పలు ప్రశ్నలు సంధించి సమాచారాన్ని రాబడుతున్నారు. పేపర్ లీకేజీ ఘటనలో మల్యాల మండలం, జగిత్యాల జిల్లా పేరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించగా, మనుముందు సిట్ బృందాలు మరిన్ని రంగంలోకి దిగే అవకాశాలు మెండుగా కనిస్తున్నాయి.



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు తహశీల్దార్ కె. రమేష్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వారి సేవలు మరువలేనివని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అనిల్, నాయకులు రత్నం, దొడ్డె శంకరయ్య, దళిత నాయకులు, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్
# సేవలు దేశానికి ఆదర్శం

మొదటి పేజి తురువాయి..

### ప్రతి ఒక్కరూ బాబు అడుగు జాడల్లో నడవాలి
### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి ఆదర్శమని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులర్పించి అనంతరం జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష,ఎస్పీ భాస్కర్,ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా పేద బరువు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తన సేవలు ప్రతి ఒక్కరు మరువరాదని తన అడుగు జాడల్లోనే ప్రతి ఒక్కరి నడుచుకొని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,షెడ్యూల్డ్ కులాల శాఖ అధికారి రాజ్‌కుమార్,స్థానిక కౌన్సిలర్లు పద్మావతిపవన్,బాలె లతశంకర్, నక్క జీవన్,నాయకులు లక్ష్మినారాయణ,దూమాల రాజ్‌కుమార్,బండ శంకర్, దేవయ్య, గంగారాం, రాజేంధర్, శంకర్, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి అద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బోమ్మ దగ్దం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అధ్వర్యంలో బుదవారం కొత్త బస్టాండ్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా బండి సంజయ్‌ని అరెస్ చేయడం జరిగిందన్నారు. అక్రమ అరెస్టు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బోమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. పెపర్ లీకేజిలో ముందుగా టివిలో వార్త వచ్చిన తరువాత బండి సంజయ్‌కి తెలిసిందని పోలీసుల ప్రెస్ మీట్ తెలిపారని అన్నారు. కేవలం కక్ష్యపూరితంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత జాతి జనోద్ధారకుడు బాబు జగ్జీవన్ రామ్

## - మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ - ఘనంగా భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

దళిత జాతి జనోద్ధారకుడు బాబు జగ్జీవన్ రామ్ అని మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు అన్నారు. మహానీయుల జయంత్యుత్సవాల కమిటీ ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ నిర్వహనలో బుధవారం గోదావరిఖనిలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల డాక్టర్ బాబు జగ్జీన్ రామ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత ప్రజలను, దళితులను జాగృతి చేసి తమ హక్కుల కోసం పోరాటం చేసే విధంగా తయారు చేస్తే, ఆయన ఆలోచన విధానాన్ని అనుసరించి భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీన్ రామ్ ప్రభుత్వల ఫలాలు దళిత వర్గాలకు అందే విధంగా కృషి చేశారని అన్నారు. ఆయన





సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన జయంతి సభలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి భారత ఉప ప్రధానిగా ఆయన దేశ ప్రజలకు అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని దళిత జాతి జాగృతి కోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని అన్నారు. మహానీయుల జయంత్యుత్సవాల కమిటీ కన్వీనర్ వడ్డేపల్లి శంకర్ అధ్యఓతన జరిగిన కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మైస రాజేష్, సింగరేణి ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజు, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద రావు, ఎస్ఐ గాలిపల్లి నాగరాజు , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్వి మిర్యాల రాజిరెడ్డి, టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్, బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదరి ్శ ఇరుకుల్ల రాజనర్సయ్య, కమిటీ కన్వీనర్లు మాదాసు రామ్మూర్తి, వంగ శ్రీనివాస్, బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్, పర్లపల్లి రవి, రాసపల్లి రవి కుమార్, అందె సదానందం తదితరులున్నారు.

## మొదటి తరం రాజకీయ వ్యక్తులలో అగ్రగన్యుడు బాబు జగ్జీవన్ రామ్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త.

భారత దేశ మొదటి తరం రాజకీయ వ్యక్తులలో అగ్రగన్యుడు, స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని సికాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గా ప్రసాద్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పెద్ద పల్లి జిల్లా అంబేద్కర్ యువజన సంఘం కో కన్వీనర్ఆకునూరి బాలంకూస్ అధ్యక్షతన బుధవారం యైటింక్లయిన్‌కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి దుర్గా ప్రసాద్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 సంవత్సరాల వయస్సులోనే ఎమ్మెల్సీ పదవీని చేపట్టిన ఆయన పార్లమెంట్‌లోసుదీర్ఘంగా 33



సంవత్సరాలు ఏకబిగిన ఉన్న వ్యక్తి, భారత దేశంలో ఉన్నతమైనటువంటి కేంద్ర ప్రభుత్వం మంత్రి పదవులు, చివరకు దేశ ఉప ప్రధానిగా కూడా ఆయన పని చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శవంతుడని, స్ఫూర్తి ప్రదాతని కొనియాడారు. కార్యక్రమంలో ఇరుగురాల కృష్ణయ్య, అరికిల్ల కొమురయ్య, శంకర్, బైరం సదానందం, ఇరికిల్ల నర్సయ్య, అంతడుపుల శ్రీనివాస్, ఐరేని ఉదయ్ కుమార్ తదితరులున్నారు.

## దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



పదవ తరగతి పరీక్షా పేపర్ లీకేజీతో విద్యార్థుల జీవితాలను చీకటి మయం చేశారని, దీనికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రోత్స హించారని ఆరోపిస్తూ ఆయన దిష్టిబొమ్మను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. వెంటనే ఆయనను బర్త్ రఫ్ చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, టిబిజి కెఎస్, బిఆర్ఎస్ నాయకులు పర్లపల్లి రవి, తోడేటి శంకర్ గౌడ్, గండ్ర దామోదర్ రావు, వడ్డెపల్లి శంకర్, జెవి రాజు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, చెలకలపల్లి శ్రీనివాస్, ఐ.సత్యం, నీరటి శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, చంద్రమౌళి, శ్రావణ్ తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

### - 25 కిలోల బియ్యం అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొలిపాక మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె కుటుంబాన్ని ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ దంపతులు బుధవారం పరామర్శించారు. ఈ సంద ర్భంగా బాధితురాలి కుటుంబానికి 25కిలోల బియ్యాన్ని అందజేశారు. ముందు గా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట వార్డు సభ్యులు మూగ రజిత రవి, బైరి రాజు, మాజీ వార్డు సభ్యులు దేశిని రాజేశం, బొనగాని మల్లయ్య, లక్కం ప్రభాకర్, మండల రవీందర్, కాంగ్రెస్ నాయకులు మారుపాక మధూకర్, సందెల స్వామి, కొలిపాక కొమురయ్య, శ్రీనివాస్, కుమార్, ప్రవీణ్, వంశీ, అంబటి కుమార్ తదితరులున్నారు.

## ఏప్రిల్ 30న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని సెక్రేడ్ హార్ట్ స్కూల్‌లో 1 నుంచి 7వ తరగతి వరకు క్లాస్ మేట్స్‌గా ఉన్న 50 మంది పూర్వ విద్యార్థులు స్కూల్ బెస్టీస్ వాట్సప్ గ్రూప్ సాక్షిగా ఇంకా కొనసాగుతున్నారు. వారి 50 ఏళ్ల స్నేహానికి గుర్తుగా ఏప్రిల్ 30 ఆదివారం సెక్రేడ్ హార్ట్ స్కూల్‌లో కలుసుకోనున్నారు. స్కూల్ లో సెల్ఫీ దిగి, స్కూల్‌తో తమకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, అనం తరం స్కూల్ రోజుల్లో పిక్నిక్‌కు తీసుకెళ్లిన రామగుండంలోని బుగ్గకు వెళ్తారు. అక్కడ లంచ్ చేసి తీపి జ్ఞాపకాలతో తిరిగి వెళ్లనున్నారు. ఈ కార్య క్రమానికి విశిష్ట అతిథిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై శుభాకాంక్షలు తెలియజేస్తారని, కో ఆర్డినేటర్స్, స్థానికులైన ఎం.గోపీ క్రిష్ణ, వి.కోటేశ్వర్ రావు, జొన్నల రవీందర్, బోజిరెడ్డి, మురళీక్రిష్ణ, లక్ష్మి నారాయణ, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, విజయ, వసుంధరలు చెప్పారు.



## నేరాలు-దారుణాలు

## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం పెద్దపల్లి నియోజక వర్గంలోని కనగర్తి, కొత్తపల్లి గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఈ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇలానే కొనసాగాలంటే మళ్లీ తెలంగాణ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని, అదేవిధంగా ఈ సారి దేశ రాజకీయాల్లో కూడా బిఆర్ఎస్ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అనంత రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ నర్సింహా రెడ్డి, ఈదునూరి నర్సింగం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ అధ్యక్షులు, పాలక వర్గం, బిఆర్ఎస్ అనుబంధ కమిటీ అధ్యక్షులు, తదితరులున్నారు.

## పేపర్ లీక్‌తో బిజేపికి సంబంధాలు

### - తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బిజెపి కుట్రలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ వన్ పరీక్షలు పదవతరగతి తెలుగు హింధీ ప్రశ్న పత్రాల లీకేజీలో బిజెపి పార్టీకి సంబంధాలు ఉన్నాయని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి అన్నారు. బుధవారం ఎలిగేడు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచి రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్రలో భాగంగానే ప్రశ్నపత్రాల లీకేజీలో తెరవెనుక బిజెపి పార్టీ ఉండి ప్రశ్నాపత్రాలను లీక్ చేయిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం నిఘా వ్యవస్థ పసిగట్టడంతో ఈ విషయం బట్టబయలైందని ఇప్పటికైనా బిజెపి నాయకులు విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు చేయకుండా నిజాయితీ రాజకీయాల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,నాయకులు కవ్వంపల్లి దుర్గయ్య,కవ్వంపల్లి బాపయ్య,బూర్ల సత్యనారాయణ,కవ్వంపల్లి అనిల్,నాతరి పోచయ్య,నారాయణరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం అమానుషం

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని మంగళవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం అమానుషం అని జూలపల్లి ఉపసర్పంచి కొప్పుల మహేష్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో పరీక్షలను నిర్వహించడం చేతగాని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నపత్రాలు లీకులు ప్రశ్నించిన బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటాని ప్రశ్నించారు. ప్రశ్నపత్రాల లీకులకు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి భయపెడుతున్నారని బిజెపి పార్టీ నాయకులు కేసులకు భయపడరని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము ఐలయ్యయాదవ్,కుసుమట్ల వెంకటరెడ్డి,రవీందర్‌గౌడ్,ఎం అంజియాదవ్, కే.రమణారెడ్డి,డి.రాజిరెడ్డి,మహిపాల్‌రెడ్డి,బొడిగా లక్ష్మణులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త : ప్రముఖ సంఘ సంస్కర్త భారత దేశ తొలి ఉప ప్రధాని సమస్త సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామును పూర్తిగా తీసుకోవాలని ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్‌లు అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్‌రావు జయంతిని పురస్కరించుకొని ధూళికట్ట గ్రామపంచాయతీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం

**- నిరుద్యోగులతో ప్రభుత్వానికి ఫిర్యాదులు**

**- ఓదెల జడ్పీటిసి గంట రాములు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఓదెల జడ్పీటిసి గంట రాములు యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 ఎన్నికలలో అప్పటి టీఆర్ఎస్ ప్రస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు కాలేదని, నిరుద్యోగులకు భృతి చెల్లించకుండా మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజక వర్గంలో పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. రుణ మాఫీ కానీ రైతులు, నిరుద్యోగ భృతి కోసం అర్హులైన నిరుద్యోగులకు, ప్రభుత్వానికి దరఖాస్తు ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిపై స్పందించకుంటే రైతులు, నిరుద్యోగుల పక్షాన కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. రుణ మాఫీ కోసం సంతకాల సేకరణ, అర్హులైన నిరుద్యోగులను గుర్తించి జాబితాను ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు.



అనంతరం పెద్దపల్లి, సుల్తానాబాద్ మాజీ ఎంపిపిలు వేముల రాంమ్మూర్తి, సమిండ్ల శ్రీనివాస రావు మాట్లాడారు. సమావేశంలో హాజీ, రవూఫ్, బొంకూరి అవినాష్, శ్రీశైలం, రవి యాదవ్ తదితరులున్నారు. అంతకు ముందు పెద్దపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సిఎం కెసిఆర్ మనసు మారేలా ఆశీర్వదించాలని దేవున్ని వేడుకున్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి

**- కమాన్‌పూర్**

**తహశీల్దార్ దత్తు ప్రసాద్**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని కమాన్‌పూర్ తహశీల్దార్ దత్తు ప్రసాద్ అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని తహశీల్దార్ కార్యాలయంతోపాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తహశీల్దార్ దత్తు ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, దేశ ఉప ప్రధానిగా తన పరిపాలన అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, సర్పంచ్ నీలం సరిత, ఎంపిటిసి బోనాల వెంకటస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి మల్యాల రాంచంద్రం గౌడ్, గడప రకిష్టమూర్తి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ చిప్పకుర్తి సత్యనారాయణ, మల్యాల తిరుపతి, వార్డు సభ్యులు చిప్పకుర్తి నాగరాణి, జంగంపల్లి లక్ష్మణ్ తదితరులున్నారు.

# సమస్యల పరిష్కారంలో టిబిజికెఎస్ ముందుంటుంది

**- ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో టిబిజికెఎస్ ముందుంటుందని ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఓసిపి 3 ప్రాజెక్టును బుధవారం ఆయన సందర్శించి, కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులో ఉన్న పవర్ సిస్టం బ్లాస్టింగ్ సెక్షన్, పంప్ సెక్షన్ సందర్శనలో కార్మికులను కలిసిన ఆయనకు బైక్ షెడ్, కార్ షెడ్ లేక వాహనాలు ఎక్కడ పెట్టాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని, డీజిల్ బూసర్‌లో మీటర్ రీడింగ్‌లు పని చేయడం లేదని, పవర్ సిస్టం, పంప్ సెక్షన్‌లో వాష్ రూమ్ , టాయిలెట్స్ సౌకర్యం సరిగా లేకపోవడంతో పంప్, పవర్ సిస్టంకు సంబంధించి రెస్ట్ హాల్ సౌకర్యం లేకపోవడం, క్యాంటీన్‌లో ఉన్న సమస్యలపై ఆయన దృష్టికి కార్మికులు తీసుకు వచ్చారు. యాజమాన్యం దృష్టికి సమస్యలపై తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈసందర్భంగా ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట ప్రాజెక్ట్ సెక్రటరీ కొంగర రవీందర్ యాదవ్, ఇంద్రసేన, రాజు, శేఖర్, తిరుపతి, దాసరి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, కొండయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.

# నియంతలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

**- బిజెపి మండల అధ్యక్షుడు బొల్లంపల్లి సంతోష్**

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఓ నియంతలా వ్యవహరిస్తున్నాడని బిజెపి మండల అధ్యక్షుడు బొల్లంపల్లి సంతోష్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మండలంలో చోటు చేసుకోకుండా ముత్తారం పోలీసులు బిజెపి నాయకులను బుధవారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం, చేతగాని తనం కారణంగా పేపర్ల లీకేజీ జరుగుతుందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఈ సంఘటనను బిజెపిపై నెట్టేందుకు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై ప్రోత్సహించారని ఆరోపిస్తూ అక్రమంగా అరెస్ట్ చేయించారని, దీన్ని వారు ఖండించారు. వెంటనే బండి సంజయ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో మండల ఉపాధ్యక్షులు మదుపోజు వెంకటరాజం, నాయకులు ఉప్పు వరుణ్, ఈసంపల్లి శ్రీనివాస్, జక్కుల ప్రవీణ్, సూరం రమేష్, మూగ మల్లేష్, అమ్ము శ్రీనివాస్, బొడ్డు సారయ్య, మారం శ్రీనివాస్ రెడ్డి, దేవనూర్ కొంరయ్య తదితరులున్నారు. వీరిని సొంత పూచికత్తుపై సాయంత్రం విడుదల చేశారు.

# బాధితునికి జడ్పి చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రానికి చెందిన గుజ్జుల లింగారెడ్డి అనారోగ్యంతో బాధ పడుతుండగా బుధవారం పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. లింగారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, అడవి శ్రీరాంపూర్ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ యాదవ్, నాయకులు అలువోజు రవీంద్ర చారి తదితరులున్నారు.



**కోరుట్ల వార్త**

# సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు

**- దాతలను సన్మానించిన ఆలయ కమిటీ**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గోదావరిఖనికి చెందిన మోసం అనిత వెంకటేశ్వర్లు, మోసం రమాదేవి శ్రీనివాస్, మోసం సునీత శంకర్ బుధవారం విరాళాలు అందజేశారు. మోసం అనిత వెంకటేశ్వర్లు 1,00,116 రూపాయలు, మోసం రమాదేవి శ్రీనివాస్ 25వేల రూపాయలు, మోసం సునీత శంకర్‌లు విరాళాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ, పెట్టెం లింగయ్య, కెక్కర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, మోసం లింగయ్య, పందుల వెంకటేశం, ఉగ్గె మొగిలి, తన్నీరు రాజేశం, మోసం సత్తయ్య, అల్లం తిరుపతి తదితరులున్నారు.

# ముత్తారంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ వార్డు సభ్యులు కేతిరి మహేశ్వరీ మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బేధ సంపత్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన బాబు జగ్జీవన్ రామ్ ప్రసిద్ధునిగా పేరుగాంచాడని, భారత పార్లమెంట్‌లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని, గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని, బేబీ మినిస్టర్‌గా పేరొందిన ఆయన అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఇనుమలు శ్రీనివాస్, మహేష్, శ్రావణ్, అర్జున్, మేదరి మల్లేష్, కేతిరి సురేష్, మేదరి రాజేశ్వరీ, ఇనుమల స్వరూప, నిర్మల, రామిండ్ల ఓదెమ్మ, వడ్లకొండ స్వప్న తదితరులున్నారు.

# దళిత సర్పంచ్‌నని చిన్న చూపు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

దళిత సర్పంచ్‌నని తనను బిఆర్ఎస్ నాయకులు చిన్న చూపు చూస్తున్నారని మండలంలోని చిన్న బొంకూర్ గ్రామ సర్పంచ్ ఆర్నకొండ రాజు ఆరోపించారు. తనకు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునికి సమాచారం లేకుండా చిన్న బొంకూర్ టిఆర్ఎస్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారని, మాకు సమాచారం లేకుండా మీటింగ్ ఎలా ఏర్పాటు చేశారనీ, మీటింగ్ వద్దకు వచ్చి సమావేశం వద్దు అన్న కూడా మండల నాయకులు అందరూ, మా గ్రామానికి సంబంధించిన రెడ్డిలు తనను, తన పదవిని అగౌరవ పరిచి మీటింగ్ నిర్వహించడం జరిగిందని సర్పంచ్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

# మెటుపల్లి వార్త

## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ పూలమాల వేసి బుధవారం నివాళులర్పించారు. అలాగే మెట్‌పల్లి డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మెట్‌పల్లి డిఈ పేందోట తిరుపతి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ చిత్రపటానికి బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ ఉపప్రధానిగా బాబు జగ్జీవన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఆధికారులు, మెట్‌పల్లి ఏడిఈ మనోహార్, ఏఈలు అమరేందర్, రవి, జెఏఓ ప్రసాద్, కార్మిక నాయకులు, బార్ ఆసోసియేషన్ సభ్యులు రాంబాబు, ఆనంద్, రాజ్‌మహ్మద్, వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, నర్సయ్య, రాజారాం, నర్సాగౌడ్, భూమేశ్వర్, మారుతి, శంకర్, లక్ష్మణ్, రాజేంధర్, రఘు, వెంకటేష్,

## ఎంపి ఆరెస్ట్ నేపథ్యంలో బిజెపి శ్రేణుల ముందస్తు ఆరెస్ట్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ని మంగళవారం అర్ధరాత్రి పోలీసులు ఆరెస్ట్ చేసిన నేపథ్యంలో బిజెపి శ్రేణుల నిరసన కార్యక్రమాలు చేపట్టనున్న తరుణంలో పట్టణంలోని బిజెపి శ్రేణులు బుధవారం వేకువజామున మెట్‌పల్లి పోలీసులు ఆరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలను అక్రమ ఆరెస్ట్ చేయడం ప్రభుత్వానికి సరికాదని రాష్ట్రంలో బిజెపి నాయకులను అణిచివేయాలని చూస్తే ఊరుకునేది లేదని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్‌ని అక్రమ ఆరెస్ట్ చేయడం దారుణమని రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపిలను, ఎమ్మెల్సీలను గ్రామ గ్రామన అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆరెస్ట్ అయిన వారిలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర నాయకుడు దొనికెల నవీన్, నాయకులు సుంకెట విజయ్, బొడ్ల నరేష్, కుదుకుల రఘు, రమేష్‌యాదవ్, ఆర్మూర్ రంజిత్, కొయ్యల లక్ష్మన్, లోలపు అనిల్, కుమార్, బొడ్ల గౌతమ్‌లు ఉన్నారు.

## సిఎం దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ని మంగళవారం అర్ధరాత్రి పోలీసులు ఆరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ అరెస్ట్‌కు నిరసనగా బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలిగోట శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకురాలు డా.జెఎన్.సునీత వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పుంజుకోవడాన్ని జీరి ్ణంచుకొని అధికార పార్టీ ఇలా అక్రమ కేసులు బనాయించి ఆరెస్ట్ చేయించడం నియంత పాలనకు నిదర్శనమని తెలిపారు. ప్రశ్నపత్రాల లీకేజి వ్యవహారం పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఇలా బిజెపి నాయకులపై పురామయించడం సబబుకాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండలాధ్యక్షుడు పీసు తిరుపతిరెడ్డి, రాష్ట్రనాయకులు సాంబారి ప్రభాకర్, నాయకులు చంద్రశేఖర్, వెంకట్, యాదగిరి బాబు, తిరుమల్, శేఖర్, యమ వినోద్, నిఖిల్, శివ, మంచాల శివ, సాయిరెడ్డి, ప్రమోద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్ట్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుల,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అర్థరాత్రి అక్రమ అరెస్ట్ నేపథ్యంలో బిజెపి నాయకులు ముత్యంరెడ్డి,ఎర్రోజు శ్రీనివాస్ చారి,గోల్కొండ రాజు,గాజుల ప్రసాద్‌లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద బిఆర్ఎస్ శ్రేణులు బిజెపి రా ష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ పదవ తరగతి ప్రశ్న పత్రాల లీకేజికి కారకుడై భావి బారత పిల్లల భవిష్యత్‌ను విచ్ఛిన్నం చేసే ఉద్దేశ్యంతో ప్రశ్నపత్రాలను బండి సంజయ్ లీక్ చేయించారాన్నారు. సిఎం కెసిఆర్ ఒకవైపు విద్యార్థుల బంగారు భవిష్యత్‌కోసం ఎన్నో గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొలిప ఉత్తమ విద్యను అందిస్తూ వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే దిశగా ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు చేసు ్తంటే పిల్లల భవిష్యత్‌ను నిర్వీర్యం చేసే దిశగా బండి సంజయ్ ప్రశ్న పత్రాలు లీక్ చేస్తూ వారి జీవితాలో ఆడుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాణవేని సత్యనారాయణ, పుల్ల జగన్‌గౌడ్, భరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మృతి పట్ల సంతాపం తెలిపిన జువ్వాడి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండెపోటుతో బుధవారం మృతి చెందగా పట్టణంలోని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గతంలో సిఎం రాజశేఖర్‌రెడ్డి హాయంలో ఎమ్మెల్యేగా మెట్‌పల్లిని అభివృద్ధి చేసింది ఆయనేని తెలిపారు. మున్సిపల్ సొంత భవనాన్ని కూడా ఏర్పాటు చేయించారాని గుర్తుకు చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రంమలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌టెడ్డి, నాయకులు అందె మారుతి, ఏలేటి మాహిపాల్‌రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హఫీజ్, జెట్టి లక్ష్మణ్, సురేష్, శివకుమార్, రాము, అరుణ్, కైలాస్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు కల్వకుంట్ల సుజిత్‌రావు ఆధ్వర్యంలో భిక్ష

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని దుబ్బవాడలోని రామాలయంలో హనుమాన్ స్వాములకు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆధ్వర్యంలో బుధవారం బిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజిత్‌రావు స్వయంగా స్వాములకు భిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ నాయకులు ఏ ఆర్ ఆక్సర్, కల్లెడ గంగాధర్, కొమ్ముల చిన్నారెడ్డి, మామిడి రాజశేఖర్‌రెడ్డి, సామల్ల గంగాధర్, గోపిడి నరేష్, కూన రాకేష్, రాజు, ఇప్పపల్లి గణేష్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమార్ అరెస్టు అప్రజాస్వామీకం

జగిత్యాల,ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ బుధవారం తెలంగాణలో ఒక రాచరిక పాలన నడుస్తుందని,ప్రభుత్వ వైఫల్యాలను,అక్రమాలను,పేపర్ లీకేజిలని ఎండగట్టి ప్రశ్నిస్తున్నందుకే ప్రజల దృష్టి మళ్లించడానికి ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల సత్యనారాయణ,అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్,పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు జగదీష్,జిల్లా కార్యాలయ కార్యదర్శి నలువాల అశోక్,జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ,పట్టణ ఉపాధ్యాక్షుడు అముదా రాజు,అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం,జిల్లా కార్యదర్శి బొడ్డు గంగారాం,మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి,ఓబిసి మోర్చా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,జుంబర్తి దివాకర్,తరాల మహేష్,చింత అనిల్,మెరుగు ఉమేష్,జున్ను రాజేంధర్,పులి శ్రీధర్,కౌడు వెంకటి,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# లీకేజి కుట్ర "బండి" దే

### మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్న బండి సంజయ్

### భారాస పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్



కొడిమ్యాల,ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి కొడిమ్యాల మండల శాఖ ఆధ్వర్యంలో అంగడి బజార్ వద్ద బుధవారం రోజున బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.బిజెపి డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినా దాలు చేశారు.అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష పత్రం లీకేజి కుట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌దేనని అన్నారు. పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత ప్రశ్నా పత్రం బండి సంజయ్‌కు వాట్సాప్ ద్వారా పంపించిన ప్రశాంత్ బండి సంజయ్‌కు ప్రధాన అనుచరుడన్నారు.మతాల మధ్య చిచ్చుపెట్టి, విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొట్టడంతో ఆ పాచిక పారనందున విద్యార్థి లోకాన్ని రెచ్చగొట్టి చదువులు,కొలువులు వదిలేయండి బిజెపి కోసం పనిచేయండని పిలుపునిచ్చింది బండి సంజయ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు రాజకీయ కుతంత్రాలు చేస్తున్న బండి సంజయ్ చేష్టలను తెలంగాణ సమాజం అంతా గమని స్తున్నారని సరైన సమయంలో సరైన పద్ధతిలో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొడిమ్యాల పాక్స్ చైర్మన్ మేనేని రాజ నర్సింగరావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,ఎంపిటిసి సామల లక్ష్మణ్,కో ఆప్షన్ నసీరుద్దీన్, దమ్మ య్యపేట సర్పంచ్ తునికి నర్స య్య, నల్ల గొండ సర్పంచ్ పిల్లి మల్లేషం,పట్టణ అధ్యక్షుడు కొత్తూరి స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్య క్షులు నేరెళ్ల మహేష్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు శుఖూర్, నాయకులు మొగిలి పాలెం రమేష్,బైరి వెంకట్,ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కోలాపూరం రమేష్,జంకె వెంక టొరెడ్డి, దీకొండ చంద్రశేఖర్,సుంకె నరేష్, భాస్కర్, అశోక్, అరుణ్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖండ రామ నామ సంకీర్తనం

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణం అరవింద్ నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని స్వామి ఎదుట 108 కలశాలు,స్థాపించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.బుధవారం అఖండ రామనామ సప్తాహం ఉదయం ప్రారంభమైంది.ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్విరామంగా మాతలు,పురుషులు,శ్రీరామ జయరామ జయ జయ రామ అనే నినాదంతో వివిధ బాణీలు కుర్చీ భజన చేయడం జరిగింది.భక్తులకు చాయ్,అల్పాహారం,భోజన వసతులు,ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.ఉదయం 8 గంటల నుండి రాత్రి 9.30 నిమిషాల వరకు ఈ అఖండ రామనామ భజన కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో మాతలు,ప్రముఖులు,ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్, గుడికందుల శ్రీనివాస్,కొత్త మోహన్,కెఎల్‌వి కృష్ణ,వీరబత్తిని శ్రీనివాస్, అనంతుల ప్రేమ్,కొత్తపెల్లి శ్రీనివాస్,కొత్తపెల్లి నాగభూషణం,బోనగిరి శ్రీనివాస్,బట్టు అరుణ్,మానుక సంతోష్,నూనె రాధాకృష్ణ,జైశెట్టి రాజశేఖర్,ముసిపట్ల లక్ష్మినారాయణ,తవుటు రామచంద్రం పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రెవెన్యూ శాఖ కార్యాలయంలో బుధవారం రోజున బాబు జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ వెండి ఉదయ్‌కుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బాబు జగ్జీవన్ దేశానికి చేసిన సేవలు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ వంగల కమలాకర్,వెల్గటూర్ మండల కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రియాజ్,రెవెన్యూ శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కమ అరెస్టులు ఖండిస్తున్నాను

### బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్‌రెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అర్ధరాత్రి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బిజెపి నాయకులు శైలేంధర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తు జగిత్యాల రూరల్ బిజెపి మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు మెరుగు ఉమేష్,బిసి మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు గజేంధర్,బిజెవైఎం మండల అధ్యక్షులు పూదరి శ్రీనివాస్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కర్నే నర్సింహారెడ్డి,దళిత మోర్చా అధ్యక్షులు తరాల మహేష్,మాజీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి దుబ్బాక రమేష్,నరేష్‌లను అరెస్టు చేశారు.దీనిని భారతీయ జనతాపార్టీ జగిత్యాల నియోజకవర్గం నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి వేడుకలను అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ జూపాక కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి బి.సుధారామస్వామి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ అని ,అనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న,పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు,జగ్జీవన్‌రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆమె పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,సర్పంచ్ మెరుగు మురళిగౌడ్,అల్లునూరి సత్యం,కునమల్ల లింగయ్య, బి.రామస్వామి, కొప్పుల సురేష్,కుషనపల్లి రాజేంధర్,తిరుపతి,రేగుంట నర్సయ్య,తాటి నాగరాజు, తాళ్లపల్లి సత్యనారాయణ,రంగు తిరుపతి,కుతాడి నాగరాజు, మొకెనపల్లి బాబు,తాళ్లపల్లి లక్ష్మణ్,పెద్దూరి భరత్,తరాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస నిర్మాణానికి ఆర్థిక సాయం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులో సేవా భారతి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి ఆవాసానికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శివ సుదర్శన్-నీరజ దంపతులు ఆర్థిక సాయం అందించారు.వికవ్ పాయింట్,ఫుడ్ చాయస్ సంస్థల అధినేత శివ సుదర్శన్ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని ఆవాస నూతన భవన నిర్మాణానికి రూ.50 వేలు,ఆర్థిక సహాయాన్ని అందించారు.గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం గత 30 సంవత్సరాలుగా ఉచిత విద్య,వసతి,భోజన సౌకర్యాలు కల్పిస్తూ వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నయన్,ఆవాసం అధ్యక్షులు జిడిగే పురుషోత్తం,ఆవాస సహ ప్రముఖ్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## వెనుగుమట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుసార్తి అశోక్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి జలేందర్,ప్యాక్స్ చైర్మన్లు రాజాసుమన్‌రావు,మాధవరావు,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,బిసి సెల్ అధ్యక్షుడు కిషన్,గ్రంథాలయ డైరెక్టర్ బాబు,నాయకులు ముస్కు లింగారెడ్డి,అశోక్‌రావు,రామచంద్రం రెడ్డి,కూన రాజేంధర్,మాటేటి తిరుపతి,మ్యాదరి రమేష్,గ్రామ సర్పంచ్ లక్ష్మిరాజేశం,ఉప సర్పంచ్ శేఖర్‌గౌడ్,మాజీ సర్పంచ్ కమలాకర్‌రావు,ప్యాక్స్ డైరెక్టర్ దశరథం,ఎఎంసి డైరెక్టర్ నేరెళ్ల సతీష్‌గౌడ్,గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ తిరుపతి యాదవ్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురభి లక్ష్మణ్‌రావు,మండల ఉపాధ్యాక్షులు రంజిత్‌రావు,బిసి సెల్ అధ్యక్షులు పాదం గంగారెడ్డి,గ్రామ శాఖ ఉపాద్యాక్షులు భాస్కర్‌రావు,స్వర్గం లక్ష్మినారాయణ,గ్రామ శాఖ కోశాధికారి వెంకటేష్,బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌గౌడ్,లచ్చయ్య,మనోహర్ హనుమండ్లు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వికలాంగునికి చేయూత

ఎండపల్లి,ప్రభాతవార్త :



భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని అంబారిపేట గ్రామంలో ఆర్యవైశ్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్త ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు. అనంతరం గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగుడు గుమ్ముల లచ్చయ్యకు సుమారు రూ.2500 విలువగల నిత్యవసర వస్తువులు అందించారు.ఈ కార్యక్రమంలో శాఖాపూర్ లక్ష్మణ్,గుమ్ముల అజయ్,స్వామి ఇతరులు పాల్గొన్నారు.

# నాసికరం పనులు... చర్యలు మామూలే...!

**-అక్రమంగా మట్టి తరలింపు**

వీర్నపల్లి, ప్రభాతవార్త:





మట్టి, ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సి న అధికారులు చోద్యం చూస్తున్నారు. తమకేది పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. జనాలు ఫిర్యాదు మేరకు మాములు చర్యలు తీసుకుంటూ అక్రమార్కులను వెనకేసుకొస్తున్నారన్న ఆరోప ణలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే వీర్నపల్లి మండలం పెద్దవాగుపై వంతెన నిర్మాణం జరుగుతుంది. దీనికి నాణ్యమైన ఇసుకను వాడాల్సి ఉండగా అదే వాగులో లభించే ఇసుకను వినియోగిస్తున్నారు. ఇందుకోసం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక డంపు చేసుకుని పనులు జరిపించారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. అలాగే రెవెన్యూ సిబ్బంది అటువైపుగా కన్నెత్తి చూడలేదు. నాసిరకం ఇసుకతోనే పిల్లర్‌ల పని గుత్తేదారు పూర్తి చేశాడు. అలాగే స్లాబు నిర్మాణం కోసం మొరాన్ని లావణిపట్ట భూముల్లో నుంచి ఎలాంటి అనుమత లేకుండా తీసుకుంటున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సి న సీపేజీ రుసూంను ఎగ్గొడుతున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది అత్యాశతో నాసిరకం పనులకు పూనుకుంటున్నారన్నది అక్షర సత్యం. బిల్లు ఎక్కువ చేసి నాణ్యత లేని సామాగ్రి వినియోగిస్తున్నారన్నది వాస్తవం. ఈ విషయంపై సిబ్బందిని అడిగితే 100 ఏళ్లు నిలిచే ఇంటికి నాణ్యత లేకుండా కడుతున్నారని, 40 ఏళ్లు నిలిచే నిర్మాణానికి నాణ్యతెందుకంటూ నిర్లక్ష్యపు సమాదానం ఇచ్చారు. ఈ విషయంపై ఎమ్మార్వో తఫజుల్‌హుస్సే న్ ని వివరణ కోరగా మట్టి తరలింపుకు సంబంధించి ఎవరికి అనుమతులు ఇవ్వలేదన్నారు. నేడు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్‌రాం జయంతి వేడుక

మంథని - ప్రభాతవార్త



భారతదేశ తొలి ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ్య సమరయోదునిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేసిన మహానీయుడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గ ్ం రాజేశ్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీస్, మండల ఎస్సీ సెల్ అద్యక్షుడు మంథని రాకేశ్, యూత్ కాంగ్రెస్ అద ్యక్షుడు ఎరుకల ప్రవీణ్‌తో పాటు కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దుర్మార్గం పాలన సాగుతోంది

**-కోనరావుపేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**-బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు**

కోనరావు పేట,ప్రభాతవార్త

అక్రమ అరెస్టలతో రాష్ట్రంలో దుర్మార్గం పాలన సాగుతోందని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో బీజేపీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం విషయం తెలుసుకున్న పోలీసులు అడ్డుకునే ప్రయత్నంచినప్పటికి, ఎట్టకేలకు దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం సురేందర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి పక్షాల నోరు నొక్కెందుకే భయపెడతూ, అక్రమ అరెస్టలు చేస్తుండడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలకు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను అర్ధరాత్రి పూట అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. రాజకీయంగా బండి సంజయ్‌ను ఎదుర్కోలేక, ఇలాంటి పేపర్ లికేజీ అనే ఆపవాదు వేస్తూ, అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అతి త్వరలోనే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతురాని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.టీపీఎస్‌పీఎస్ పేపర్ లికేజీకు కేటీఆర్‌కు సంబంధం ఉందనే విషయాన్ని పక్కదారి పట్టించేందుకే సంజయ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్న కెసిఆర్

**- బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



రాష్ట్రంలో గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని బిఆర్ఎస్ మండల అద్యక్షుడ ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నాగెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆద్వర్యంలో అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టుతున్న సంక్షేమపథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. నాగెపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డుతో ఎస్సీ కాలనివాసులకు ఇబ్బందులు తొలగిపోయాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వార ప్రతిగడపకు ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని, పేదకుటుంబాలకు విద్యా,వైద్యపరంగా ఎన్నో సేవలు అందిస్తుందన్నారు. అభివృద్ధితో పాటు పేదవారికి సేవచేయాలనే తపన ఉన్న జడ్పీ చైర్మన్ పుట్ట మదుకు ప్రజలు మరో సారి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బెట సరోజన తిరుపతి, గ్రామశాఖ అద్యక్షుడు రమేశ్,ఉపసర్పంచ్ రవీందర్, గట్టు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా వైద్య శిబిరాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-కోనరావుపేటలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

**-చల్మెడ ఆనందరావు వైద్య,విజ్ఞాన సంస్థల చైర్మన్ లక్ష్మినర్సింహారావు**

కోనరావు పేట,ప్రభాతవార్త





ఊరూరా వైద్య శిబిరాలతోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందనీ కరీంనగర్ చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థల చైర్మన్ చల్మెడ లక్ష్మినర్సి ంహారావు అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో చల్మెడ ఆనందరావు వైద్య సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి లక్ష్మినర్సి ంహారావు మాట్లాడుతూ తమ వైద్య విజ్ఞాన సంస్థల ఆధ్వర్యంలో హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడంతో ప్రతి ఒక్కరి ఆరోగ్యం పై అవగహన రావడంతో పాటు, వారికి ఎలాంటి చికిత్స అందించాలనే విషయం తెలుస్తుందన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నా వారికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. అవసరమైనా వారికి ఉచితంగానే ఆపరేషన్‌లు సైతం తమ సంస్థల ద్వారా చేస్తామన్నారు. ఆరోగ్యవంతమైనా సమాజం కోసం చల్మెడ వైద్య సంస్థలు నిత్యం కృషి చేస్తుందన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఇంటింటికి వచ్చే తమ వైద్య బృందానికి ఆరోగ్య సమస్యల పై వివరాలను అందించాలన్నారు. ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తమన్నారు. అనంతరం స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యమ్రంలో సర్పంచ్ పోకల రేఖ,ఎంపీటీసీ చారీ,బీఆర్ఎస్ నాయకులు సంతోష్,మందాల శ్రీనివాస్, జీవన్‌గౌడ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు ముందస్తు అరెస్టు

రామగిరి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త

మండలంలోని బీజేపీ నాయకులు ఎంపీ బండి సంజయ్ అరెస్టుతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బుధవారం పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు. అయితే అరెస్టు అయిన వారిలో జిల్లా సీనియర్ నాయకులు మూల్మురి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్‌కి ఎలాంటి వారెంట్ లేకుండా ఇంట్లో చొరబడి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎంలాటి అక్రమ అరెస్టులు ఎన్ని చేస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారని వచ్చే రోజుల్లో వారే ప్రభుత్వంకు తగిన బుద్ది చెప్తారని ఆయన అన్నారు. అదే విధంగా అరెస్టు అయిన వారిలో మంథని బీజేపీ ఐటిసెల్ కన్వినర్ తొట్ల రాజు, యాట భూమేష్, చక్రి, శ్రీకాంత్, శ్రీధర్, మహేష్, తదితరులున్నారు.

# బండి సంజయ్ అరెస్టు రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగింపు

### - అర్ధరాత్రి అరెస్టు సిగ్గుచేటు
### - మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నాయకులు కటకం మృత్యుంజయం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** ఏ కారణం లేకుండా ఎంపీ బండి సంజయ్‌ను అరెస్టు చేయడం రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకులు కటకం మృత్యుంజయం ఆరోపించారు. బుధవారం గంభీరావుపేట మండలంలోని అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నాయకులను తొక్కి పెట్టాలని ఆలోచనతో వందలాది మంది పోలీసు బలగాలను మోహరించి కారణం లేకుండా అర్ధరాత్రి అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రమాదకర నేరం చేస్తే కానీ అరెస్టు చేయాలని అందుకు విభిన్నంగా బిజెపి మనో విధానాన్ని దెబ్బతీసి బిజెపి నాయకులు రోడ్లపైకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. అనేక ప్రభుత్వాలు సైనిక చర్యలు పోలీసుల ద్వారా అణచివేసిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని అన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా దేశద్రోహం చేసే వారిని అరెస్టు చేసిన విధంగా బండి సంజయ్‌ను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలైన నిరుద్యోగ భృతి ఉద్యోగాల భర్తీ దళితులకు రెండెకరాల భూమి తదితర వాటిని అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమయా ్యరని ఆరోపించారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. రాష్ట్రంలో కుంభకోణాలు చేయడానికి ప్రభుత్వానికి ఏమి మిగలలేదని అన్నారు. రాష్ట్రంలో కుంభకోణాలు తారాస్థాయికి చేరుకుని దోపిడీ రాష్ట్రంలో పరీక్ష పత్రాలు అమ్ముకునే నీచమైన దుర్మార్గ పరిస్థితికి ప్రభుత్వం దిగజారిందని విమర్శించారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడి ప్రస్తుతం ప్రభుత్వం పేపర్ల లీకేజ్ చేసి పరీక్ష పత్రాలను అమ్ముకునే స్థితికి దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా వేసిన రోడ్లన్నీ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మాణం జరిగినట్లు అదేవిధంగా రాష్ట్రంలో వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు తదితర అభివృద్ధి నివేదికలు త్వరలోనే గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ప్రశ్నాపత్రాలు అమ్ముకోవడం సిగ్గుచేటని ఇందుకు బండి సంజయ్‌ను అరెస్టు



చేయడం ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వంలోని అధికారులు పోలీసులు మీరై ఉండి పరీక్ష పత్రాలు ఎందుకు లీక్ అవుతున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అక్రమ అరెస్టు లాంటి చర్యలకు పాల్పడితే రానున్న రోజుల్లో రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం పనిచేస్తున తీరుపై మేధావులు యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఉద్యమకారులను అడగాలని కోరారు. అంగీ లాగు స్లిప్పర చెప్పులు లేని మీకు తొమ్మిది ఏళ్లలో ఇంత సంపద ఎక్కడిదని ప్రశ్నించారు. రాష్ట్రంలో తక్కువ లాభం వచ్చే బీర్లను అమే ్మందుకు నిరాకరించి ఎక్కువ మొత్తం లాభం వచ్చే విస్కీలను అమ్ముతున్నారని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎనిమిది నెలల్లో కూలిపోతుందని ప్రభుత్వంలోని పోలీసులు అధికారులు ఆలోచించి తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించాలని కోరారు. అరెస్టు చేసిన బండి సంజయ్, రఘునందన్‌రావును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఏర్పడే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు మహేష్ యాదవ్, కృష్ణకాంత్ యాదవ్, ఓబిసి మండల అధ్యక్షులు ఆకుల మురళి మోహన్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఏలేందర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అన్వర్, నాయకులు గోపగారి లక్ష్మీనారాయణగౌడ్, దుర్గేష , రవీందర్, దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, సర్వోత్తమ్, నాగరాజుగౌడ్, మల్లేష యాదవ్, శ్రీశైలం యాదవ్, రాము, శ్రీనివాస్, వెంకట్, శంకర్, సాయికిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పరిపాలన చూసి ఇతర రాష్ట్రాలు అభినందిస్తున్నాయి

### – ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి బిజెపి కుట్ర
### - రాష్ట్రంలో 80,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేశాం
### - నిరుద్యోగుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతియ్యడమే బిజెపి లక్ష్యం
### - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పరిపాలన చూసి ఇతర రాష్ట్రాలు అభినందిస్తున్నాయని,బిజెపి మాత్రం ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి అనేక కుట్రలు చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పతకాలు దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అభినందిస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరచడమే లక్ష్యంగా బిజెపి పార్టీ కుట్రలకు తెరలేపిందన్నారు.గ్రూప్ వన్ పరీక్షా పత్రాన్ని లీకు చెందిన రాజశేఖర్‌రెడ్డి బిజెపి ముఖ్య కార్యకర్త అని ఎమ్మెల్యే చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసం నిజాయతీ పరుడైన జనార్ధన్‌రెడ్డిని టిఎస్పీఎస్సీ చైర్మన్‌గా నియమించిందన్నారు.80 వేల ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్లు వేస్తే గ్రూప్ వన్ పేపర్ లీకు చేయించి నిరుద్యోగుల ఆత్మవిశ్వాసాన్ని బిజెపి దెబ్బతీసిందన్నారు.ఇక లక్షలాది మంది విద్యార్థులు రాసే పదో తరగతి ప్రశ్నపత్రాన్ని పక్కా ప్లాన్‌తో లీకు చేయించిన బండి సంజయ్ మళ్లీ పేపర్ లీకైందని ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్ర చేశాడన్నారు.అలాగే ఎందరో విద్యార్థుల మనసులను గాయపరచడమే కాకుండా తల్లిదండ్రుల ఆశలను దెబ్బతీసేందుకు బండి సంజయ్ కుట్ర



చేశాడన్నారు.ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర వ్యాప్తంగా బండి సంజయ్‌పై కేసులు పెట్టాలని అప్పుడే ఇలాంటి కుట్రలు మరోసారి జరగవని ఎమ్మెల్యే తల్లిదండ్రులను కోరారు.పేపర్ లీకేజిలకు ఓవైపు పాల్పడుతూనే మరోవైపు బండి సంజయ్ అమాయకుడిలా ప్రభుత్వ అక్రమ అరెస్టులు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.ఇలాంటి నీచ రాజకీయాలు,దుర్మార్గపు ఆలోచనలు గతంలో లేవని ఇవన్నీ మానుకోవాలని బిజెపి నాయకులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు కూతురు రాజేష్,జగదీష్,బిఆర్ఎస్ నాయకులు నారాయణరెడ్డి, రవీంధర్‌రెడ్డి, వొళ్లం మల్లేషం,పంబాల రాము, ముఖేష్, ఖన్నాతో పాటు పలువురు ఉన్నారు.

# పెద్దపల్లిలో సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లిలో సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి తెలిపారు. ఓదెల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.... భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం సిరి ఫంక్షన్ హాల్ లో గురువారం జరుగుతుందని ఈ సమావేవానికి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి, పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కలవేన శంకర్, అలాగే జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం పాల్గొంటారని, ఓదెల మండలం నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ బస్సు యాత్ర ఏప్రిల్ 14 నుండి మార్చి 14 వరకు కొనసాగుతుందని అందులో భాగంగా మార్చి 28 తేదిన ఓదెల మండలానికి బస్ జాత వస్తుందని బస్ జాతకు పార్టీ శ్రేణులు మాజీ కామ్రేడ్స్ అలాగే అసమ్మతి నేతలతో కలిసి ఈ బస్సుజాతలో పాల్గొంటామని రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఓదెల గ్రామశాఖ కార్యదర్శి సూత్రాల స్వామి, గ్రామ కార్యదర్శులు సమ్మెట నాగేందర్, తుమ్మల సదయ్య పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా

### - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నియోజకవర్గం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఖాదర్‌గూడెం, గంగిపల్లి, మానకొండూర్, కొండపల్కల, ముంజంపల్లి గ్రామాలలో తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల ఇంటి వద్దకే ఎమ్మెల్యే రసమయి నేరుగా వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కొండపల్కల గ్రామంలో జనగామ భాగ్యమ్మ, బండి సంపత్ అనే ఇద్దరు రైతులు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా రైతు భీమా పథకం ద్వారా మంజూరైన ఒక్కొక్క కుటుంబానికి రూ.5లక్షల ప్రోసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అందజేశారు. అలాగే గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన కంటివెలుగు శిభిరాన్ని ఆయన పరిశీలించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మహిళలు మంగళహారతులతో, పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. మా రసమయన్న వచ్చాడంటూ ఆడబిడ్డలు చక్కెర కుడుకలు పోస్తూ బట్టలు పెడుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకిషన్ మాట్లాడుతూ 8ఏళ్ల పాలనలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, రాజు, మాశం శాలనిసాగర్, నల్ల వంశీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ నాయకులు కడారి ప్రభాకర్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, నల్గొండ తిరుపతిగౌడ్, బొల్లం శ్రీనివాస్, బింగోని రేణుక పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు గుండెపోటుతో మృతి



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధితా వ్యాధితో బాధపడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములుకు హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు జుబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా కొమొరెడ్డి రాములు ఆకస్మిక మృతితో కాంగ్రెస్ పార్టీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒక్కసారి ఆయన మృతితో కాంగ్రెస్ నాయకులు, అయన అభిమానులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

### కొమొరెడ్డి రాములు మృతి అత్యంత బాధాకరం : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

### మాజీ ఎమ్మెల్యే ఆకస్మిక మృతి విచారకరం : మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగరరావు

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగరరావు బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కొమొరెడ్డి రాములు మృతి రాజకీయంగా తీరని లోటని ఆయన కుటుంబ సభ్యులు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### మౌనం పాటించి సంతాపం తెలిపిన బార్ ఆసోసియేషన్ సభ్యులు

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, సుప్రీం కోర్టు న్యాయవాది కొమొరెడ్డి రాములు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ సభ్యులు బుధవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో మౌనం పాటించి బుధవారం సంతాపం తెలియజేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా కొమొరెడ్డి రాములు కొన్ని సం.లుగా విధులు నిర్వర్తించి న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు రాజ్ మహ్మద్, మోహన్‌రెడ్డి, బర్ల లక్ష్మణ్, శంకర్‌రెడ్డి, రాజారాం, తుల రాజేంధర్, దయాకర్, వర్మ, మధుసూదన్‌రెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఫ్రిజ్ మట్టికుండ

- వేసవి కాలంలో మట్టి కుండలో నీరు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** వేసవి సీజన్ వచ్చేసింది. వేసవిలో ప్రతి ఒక్కరు ఫ్రిడ్జ్ కొనుగోలు చేయడానికి మక్కువ చూపిస్తారు. ఫ్రిడ్జ్ లోని నీరు తాగాలని ఆరాటపడతారు. అయితే అలాంటి వారికి మట్టి కుండ విలువ తెలియదు. సాధారణంగా మట్టికుండను పేదవాడి ఫ్రిడ్జ్ అంటారు. మట్టికుండలో నిల్వ చేసిన నీళ్ళు అమృతంగా ఉంటాయని మన పెద్దలు ఇప్పటికి చెప్తూనే ఉంటారు. పూర్వకాలంలో మట్టి కుండలోని నీళ్ళను మాత్రమే అందరూ తాగేవారు. అందుకే ఆ కాలంలో అందరూ ఆరోగ్యంగా ఉండేవారు. కాలం మారే కొద్ది మట్టి కుండలు కాకుండా జనాలు రిఫ్రిజిరేటర్లకు అలవాటు పడ్డారు. అయితే ఫ్రిడ్జ్ లలో నీరు తాగితే రోగాల బారిన పడడం ఖాయం. అదే మట్టికుండలో నీళ్ళు తాగితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. భౌమ్యభవనం సూత్రం పై పనిచేసే మట్టి కుండలు ఎల్లప్పుడూ నీళ్ళను చల్లగా ఉంచుతాయి. మట్టి కుండ ఒక ప్యూరిఫైయర్ లాగా పనిచేస్తుంది. ఇది నీటిలో ఉండే మలినాలను బ్యాక్టీరియాను ఫంగస్ వంటి వాటిని సహజ సిద్ధంగా వడకట్టి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని శుద్ధమైన మంచినీటిని మనకు అందిస్తుంది. మట్టి కుండలో నీరు మన శరీర రోజు వారి కార్యాకలాపాలు జీవక్రియ రేటును పెంచడానికి సహాయపడుతుంది. శరీరంలో మెటబాలిజం రేటును పెంచి ఆహారం సక్రమంగా జీర్ణమయ్యేలా చేసి శరీరంలో కొవ్వును పేరుకుపోకుండా చేస్తుంది. మట్టిలో ఉండే ఆల్కలీన్ స్వభావం నీటి ఆమ్లత్వం పై బాగా పనిచేస్తుంది. అందువల్ల శరీరంలో అవసరమైన పిహెచ్ లెవల్స్ ను మట్టి కుండలోని నీరు సమతుల్యం చేస్తుంది. శరీరంలో ఆమ్లత్వాన్ని తగ్గిస్తుంది. ఉదర సంబంధిత వ్యాధులను తగ్గించడంతో పాటు అజీర్తి ఎసిడిటి వంటి సమస్యలను తగ్గిస్తుంది. వేసవి కాలంలో మట్టి కుండలోని నీరు తాగడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. అంతేకాకుండా మట్టికుండలో నిల్వ చేయబడిన నీళ్ళు చాలా ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి. జలుబు, దగ్గు, శ్వాసకోశ ఆస్తమ వ్యాధులతో బాధపడే వాళ్ళతో పాటు చిన్న పిల్లలందరూ ఫ్రిడ్జ్ లో నీరు కంటే కుండలో నీరు తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఒక్క వేసవికాలంలోనే కాకుండా సంవత్సరం పొడవునా మట్టి కుండలోని నీళ్ళను తీసుకుంటే చాలా మంచిది. మట్టి కుండలోని నీళ్ళు త్రాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.

# దళిత ద్రోహి రామగుండం ఎమ్మెల్యే చందర్

- అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని మరోసారి సవాల్
- కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మున్సిపల్ అధ్యక్షులు బొంతల రాజేష్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దళిత ద్రోహి అని కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, రామగుండం మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేటర్ బొంతల రాజేష్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరైన సందర్భంలో కార్పొరేటర్‌లను కార్పొరేషన్‌లోనే బంధించి నిధులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. దళితులకు, కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు గానీ, నియోజక వర్గానికి గానీ ఎమ్మెల్యే చేసిందేమీ లేదని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో మరోసారి మోసం చేసేందుకు ఎత్తుగడలు వేస్తున్నారని ఆక్షేపించారు. జిహెచ్‌ఎంసిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 20 నుంచి 25వేల రవేనాలు చెల్లిస్తుంటే రామగుండంలో మాత్రం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. 4 ఏళ్ల పాటు కార్మికుల సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఆత్మీయ సమ్మేళనాలు చేపడుతున్నారని, ఎంతో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే తాను చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు రావాలని మరోసారి సవాల్ విసిరారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి హైదరాబాద్‌కు మంచినీరు తరలి వెళ్తున్నాయని, 20వేల లీటర్ల నీటిని జిహెచ్‌ఎంసి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. రామగుండంలో మాత్రం వివక్ష ఎందుకు కొనసాగుతుందని, మంచినీటిని ఉచితంగా పంపిణీ చేయకపోవడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. నాలుగేళ్లలో ఈ ప్రాంతానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకు రాలేదని, సింగరేణి నిధులు కాకుండా ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి డ్రైనేజీ నీరు గోదావరిలో కలుస్తుంటే చోద్యం చూస్తున్నారని, కనీసం ఎస్‌టిపిలు కూడా నిర్మాణం చేయలేకపోతున్నారని ఎద్దేవ చేశారు. తమ నాయకుడు రాజ్‌ఠాకూర్ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి సహించలేక ఎమ్మెల్యే ఎదురు దాడికి దిగుతున్నారని ఆక్షేపించారు. వ్యక్తిగత విషయాలతో ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్ర చేస్తున్నారని వారు మండిపడ్డారు. ధైర్యం ఉంటే రాజ్‌ఠాకూర్‌పై చేసిన ఆరోపణలను నిరూపిస్తే తాము రాజకీయాల నుంచి తప్పుకుంటామని తేల్చి చెప్పారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఓట్ల కోసం మాయమాటలతో మరోసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని, దళితులంతా ఏకమై ఒక్క తాటిపైకి వచ్చి తగిన బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, నాయకులు తౌటం సతీష్, దూళికట్ట సతీష్, దాసరి విజయ్, హరిప్రసాద్, నజీమొద్దీన్, మేకల పోశం, నాగరాజు, ఉదయ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఆత్మహత్యల నిర్మూలనలో జెజెఎస్ సభ్యుల కృషి అభినందనీయం

- జెజెఎస్ ఆధ్వర్యంలో జీవన మార్గ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్







**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** ఆత్మహత్యల నిర్మూలనలో జెజెఎస్ సభ్యుల కృషి అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్స్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ (జెజెఎస్) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆత్మహత్యల నివారణకోసం ఏర్పాటు చేసిన జీవనమార్గ కేంద్రంను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ఉమ్మడి జిల్లాల్లో విద్యార్థులు,యువత ఆత్మహత్యలు,నేరాల నిర్మూలన కోసం గత కొన్ని సంవత్సరాలుగా జెజెఎస్ కృషి చేయడం అభినందనీయమని అన్నారు.జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఆత్మహత్యలు పెరిగాయని వాటిని నివారణ కోసం జెజెఎస్ అవగాహన సదస్సులు,జీవన మార్గ కేంద్రం సమాజానికి మంచి జేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.జెజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొమురపల్లి భూమేష్,స్టేట్ చైర్మన్ కె.వసంత్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో వస్తాయని అవి వచ్చినప్పుడు అఖండమైన ధైర్యంతో,ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. సమస్యలు వచ్చినప్పుడు సహనంతో ఉండి పదే పదే ప్రయత్నం చేస్తూ పోతే ఈ ప్రకృతి ఒక దారి చూపిస్తుందని వారన్నారు.ఆత్మహత్య నిర్మూలన కోసం సుమారు ఇప్పటివరకు నాలుగు లక్షల మంది యువతకు,విద్యార్థులకు ఉచిత అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని అలాగే కౌన్సిలింగ్ గైడెన్స్ కూడా ఇచ్చామని వారన్నారు.ఆత్మహత్యల బారిన పడకుండా బాధితులకు ఉచితంగా కౌన్సిలింగ్,గైడెన్స్ ఇవ్వడం కోసం ప్రత్యేకంగా కౌన్సిలింగ్ సెంటర్‌ను జిల్లా కేంద్రంలో జీవన మార్గ కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ విషయమై ఆత్మహత్యల నిర్మూలన కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించడానికి కార్యవర్గంతో,సైకాలజిస్ట్‌లతో ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని జెజెఎస్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ గోలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డా.నాగేంద్ర శర్మ,సైకాలజిస్ట్‌లు వ్యక్తిత్వ వికాస నిపుణులు బి.రాజేందర్, వి.పవన్,కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, పట్టణ యూత్ అధ్యక్షులు గిరి, ఎం.సాయితేజ, కె.వెంకటేష్, ఎ.విశ్వతేజ, జెజెఎస్ సహాయ కార్యదర్శి టి.విజయ్‌కుమార్, సభ్యులు రాము,రాజశేఖర్,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఢిల్లీ బిజెపి పెద్దల డైరెక్షన్‌లో రాష్ట్ర బిజెపి నేతల కుట్రలు

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఢిల్లీ బిజెపి పెద్దల డైరెక్షన్‌లోనే రాష్ట్ర బిజెపి నేతలు కుట్రలు పన్నుతున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. బిఆర్ఎస్‌తో పోటీ పడలేక బిజెపి నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో అశాంతి, అలజడి సృష్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని అన్నారు. పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని, పదో తరగతి ప్రశ్నా పత్రం వాట్సప్‌లో పెట్టిన ప్రశాంత్ ది బిజెపి సోషల్ మీడియా విభాగంలో కీలక పాత్రని తెలిపారు. తెలంగాణకు పెట్టుబడులు వస్తే బిజెపి నేతలకు కండ్లు మండుతున్నాయని విమర్శించారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేకపోతున్నామని అన్నారు. రాజకీయంగా కెసిఆర్‌ను ఎదుర్కొనలేకనే బిజెపి కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. బిజెపి చిల్లర పనులకు తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# సుందిల్ల గ్రామ అభివృద్ధికి సింగరేణి ఆర్జీ1 జీయం పరిశీలన



**రామగిరి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:** మండలంలోని సుందిల్ల గ్రామ అభివృద్ధికి సింగరేణి సంస్థ నుంచి చేపట్టాల్సిన పనులను ఆర్జీ1 జీయం చింతల శ్రీనివాస్ సర్పంచ్ దాసరి లక్ష్మీతో కలిసి పరిశీలించారు. అయితే ఇటీవలే సర్పంచ్ లక్ష్మీ ఇచ్చిన విన్నపంతో ఆర్జీ1 జీయం శ్రీనివాస్ గ్రామ అభివృద్ధిలో భాగంగా సంస్థ ప్రత్యేక నిధులతో చేప్టాల్సిన వివిధ అభివృద్ధికి సంబంధించిన పనులను పరిశీలించారని సర్పంచ్ తెలిపారు. వారి వెంట కమాన్‌పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ దాసరి రాజలింగు, ఆర్జీ1 సెక్యూరిటీ అధికారి, తదితరులున్నారు.

## చిన్నపిల్లలను అడ్డుపెట్టుకొని

# రాజకీయం చేయడం దుర్మార్గం

- ఎస్సెస్సీ పేపర్ లీకేజీలో బీజేపీ నేతల హస్తం : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



**కోరుట్ల, ప్రభాతవార్త:** చిన్నపిల్లలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం దుర్మార్గపు చర్యలని, బీజేపీ చేసిన నీచమైన కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని, పదవ తరగతి పేపర్ లీకేజీలో బీజేపీ నేతల హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ముందుగా స్థానిక జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అస్థిరతను సృష్టించేందుకు బీజేపీ నేతలు దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారన్నారు. యువత, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచరులతో ఇటువంటి పనులు చేయించడం నీచమైన పనులన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బదునాం చేయాలని, బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కాలని బీజేపీ నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తామని ముందుకు సాగడం చూసి భయానికి గురౌతున్న బీజేపీ ఇలాంటి పనులకు పాల్పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరచాకాలను ప్రశ్నిస్తే వారిపై ఈడీ, సీబీఐ లాంటి అస్త్రాలను వాడుతున్నారన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ కోలేటి దామోదర్‌గుప్తా, ఎంపీపీ తోట నారాయణ, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికుల హక్కులు సాధిద్దాం

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వుస్తెం శ్రీనివాస్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
ప్రభుత్వం మత్స్య కార్మికుల హక్కులను అమలు చేయాలని ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వుస్తెం శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మత్స్య కార్మికుల హక్కుల సాధనకై నాలుగు అజెండాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి మహిళా విభాగం అధ్యక్షురాలుగా సింగర్ బండి రమాదేవిని నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ మహిళా విభాగం అధ్యక్షురాలు కరుపాకల సరోజ ప్రకటించారు. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనపై నమ్మకంతో నియమించిన అధ్యక్షులు వుస్తెం శ్రీనివాస్, కరుపాకల సరోజలకు, సహకరించిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సిరవేన స్వప్నలకు రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో శరాజేశం, కొలిపాక లక్ష్మి నర్సయ్య, పసెడ్ల శ్రీనివాస్, పోతరవేన క్రాంతి కుమార్,



కరుపాకల్ల రమేష్, కందుల ఉదయ్ కుమార్, నరర్సయ్య, సాగర్, బండి శ్రీనివాస్, అనవేన సది తదితరులున్నారు.

# బీజేపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోంది

**- బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సుధగోని సదయ్య గౌడ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
ఎంపి బండి సంజయ్ రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటూ, రాజకీయంగా రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సుధగోని సదయ్య గౌడ్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వరుసగా తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీ వ్యవహారం వెనుక బండి సంజయ్ హస్తం ఉంది. అనేది నిన్నటి లీకేజీ వ్యవహారంలో పూర్తిగా తెలిసిపోయిందని, కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం పైన విషం చిమ్ముతూ ప్రభుత్వాన్ని ఎదురుకునే సత్తాలేక ఇలా ప్రభుత్వాన్ని బదనం చేసే ఆలోచనలో బండి సంజయ్ అడ్డంగా దొరికిపోయాడని, శాంతి



యుతంగా జరిగే ఎస్ఎస్‌సి పరీక్ష లీకేజీ పేరుతో విద్యార్థుల జీవితాల మీద రంగు పూస్తూ చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మీద అనవసర ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నడని, ఇప్పటికైనా విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల దీని వెనుక ఉన్న బిజెపి నాయకులు అందరికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఢీల్లిలో మజ్దూర్ సంఘర్ష ర్యాలీ రామ్ లీలా మైదానంలో బహిరంగ సభలో తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు రాములు పాల్గొని మాట్లాడుతూ.... దేశంలోని నరేంద్ర మోదీ బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలను దారదత్తంగా అమ్ముతూ పెట్రోల్, గ్యాస్, నిత్యవసర ధరలను పెంచుతూ ప్రజలపై జీఎస్టీ పేరుతో భారం మోపుతుందని అన్నారు. కార్మిక వర్గాన్ని, రైతాంగాన్ని, మధ్య తరగతి, ప్రజల బతుకులు చిందరవందరా చేస్తూ దొంగే, దొంగ, దొంగ అన్నట్లు వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో పోటేత్తిన కార్మిక వర్గం గుణపాఠం చెప్తుందని పేర్కొన్నారు. ఇది ఆకలిదప్పుల సమరం, దోపిడి నుండి విముక్తి కోసం బ్రతుకు కోసం భద్రత కోసం గౌరవ ప్రదమైన జీవితం కోసం తాడోపేడో తేల్చుకునే సమయం ఆసన్నమైందని రాబోయే రోజుల్లో బిజెపిని బొంద పెట్టడం ఖాయమని అన్నారు.

## మహానంది జాతీయ అవార్డు గ్రహిత మధును ఘనంగా సన్మానించిన నంది అవార్డు గ్రహీత ప్రభు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
సామాజిక సేవా రంగంలో పనిచేసి మహానంది అవార్డును ముఖ్య అతిధి డాక్టర్ వంగాల శాంతి కృష్ణ చేతుల మీదుగా ఈనెల 2 అందుకున్న మధును జమ్మికుంట పట్టణంలోని ప్రభు ఆర్ట్స్ గాలరీ అధినేత నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దార మధు కొంత కాలంగా నిరుపేద విద్యార్థిని, విద్యార్థులను గురుకులాల్లో చేర్పిస్తూ వారికి గురుకులాల్లో నాణ్యమైన విద్యకు తన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ సూచించిన పే బ్యాక్ చేస్తూ నిరుపేదల కష్టాల్లో ఉన్నప్పుడు నేను ఉన్నానంటూ సామాజిక బాధ్యతతో సేవ కార్యక్రమాలు చేయడాన్ని గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలలో ముందుండి గురుకుల విద్యార్థులకు, తల్లిదండ్రులకు దిశ నిర్దేశం చేస్తూ మెరుగైనా భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మధును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో ముందుండే ప్రతి ఒక్కరికి తప్పక గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట గురుకుల పాఠశాల బాలుర, హుజురాబాద్ బాలికల పేరెంట్స్ కమిటి అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్, మారముల్ల కిరణ్, సతీష్, శనిగరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

**- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. బుధవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందు నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, సమతా సైనికదళ్ జిల్లా నాయకులు దూట రాజు, దళిత జెఎసి నాయకులు చంద్రశేఖర్‌లతో కలిసి జగ్జీవన్ రామ్‌విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడని, పోరాట యోధుడని, గొప్ప సంఘ సంస్కర్తని, గొప్ప రాజకీయ వేత్తని కొనియాడారు. కేంద్రం మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా వారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

**- గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. గాయత్రి విద్యానికేతన్ పేరెట్స్ కోసం బుధవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో గాయత్రి విద్యానికేతన్ ముస్లిం పేరెంట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని ముస్లిం పేరెంట్స్‌తో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ అని, 30 రోజుల పాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడుతారని, సోదరుల ఉపవాస దీక్షలు ఫలవంతం కావాలని కోరుకున్నారు. ఈ క ఆర్యక్రమంలో రంజీయోద్దిన్, సమద్, రిజ్వాన్, విజయ్,ముస్లిం పేరెంట్స్ ఎండి.గౌస్ పాషా, సాబీర్ పాషా, ఎండి.మహ్మద్, ముఖీద్ తదితరులున్నారు.

## టూరిజం చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రనేత

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామస్థుడు ప్రత్యేక రాష్ట్ర కృషివలుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు మంగళవారం సిఎం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారు. కాగా బుధవారం శ్రీనివాస్ స్నేహితుడు రాష్ట్ర బిఆర్ఎస్ నేత బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆయనను తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బుధవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎండి.నజీమోద్దిన్, బాసంపల్లి జడ్సన్, ఇరుగురాళ్ల శ్రావణ్‌లు మాట్లాడారు. తెలంగాణలో విద్యార్థుల జీవితాలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బదునాం చేసేందుకు బండి సంజయ్ ప్రశ్నా పత్రాలను లీకేజీలు చేస్తూ డ్రామాలాడుతున్నారని అన్నారు. వెంటనే ఆయనను బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల అబ్బాస్, తోట హరీష్, జిట్టవేన వేణు, పిడుగు కుమార్, చింటూ, చొప్పదండి శ్రీకాంత్, మున్నా, సమీర్, ఈదునూరి శ్రీకాంత్, రాముల కార్తీక్, లక్కీ, విష్ణు సాయి, కృష్ణా, ఉదయ్, ఈదునూరి నర్సింగ్, సంపత్, కింటు, గణేష్ తదితరులున్నారు.

# కమాన్‌పూర్ బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ అరెస్ట్‌తో ఆందోళనలు చేపడుతారనే ఉద్దేశ్యంతో కమాన్‌పూర్ బిజెపి నాయకులను కమాన్‌పూర్ పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్ మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్‌ను ఎలాంటి కేసు, వారెంట్ లేకుండా ఇంట్లోకి చొరబడి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికే ఉందా అని ప్రశ్నించారు. కెసిఆర్ అసమర్థ పాలనను ఎండగడుతున్న బిజెపిపై అక్కసుతో ఇలాంటి అక్రమ అరెస్ట్‌లు చేపడుతున్నారని అన్నారు. వెంటనే ఎంపీ బండి సంజయ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో సీనియర్ నాయకులు మట్ట శంకర్, ఇరుగురాల పోశం, మండల ప్రధాన కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదానందం, మట్ట మల్లేష్, దండ రమేష్ తదితరులున్నారు.

# కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం, రాస్తారోకో

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ రహదారిపై బుధవారం దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనాన్ని పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. సిఐ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితాలతో బిజెపి చెలగాటమాడుతుందని, లీకేజీ దారుడు, కుట్ర దారుడు బండి సంజయ్ అని ఆరోపిసూ ్త, విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నటికీ ఆయనను క్షమించరని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పురం ప్రేమ్ చందర్, బుర్ర శ్రీనివాస్, పారుపల్లి గణపతి, ముత్యం రమేష్, అయిల రమేష్, జూలపల్లి సందీప్ రావు, కూకట్ల గోపి, తిప్పారపు దయాకర్, ఎండి.వాజీద్, రాజోజుల శివ తదితరులున్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన ఆర్జీ3 జీయం

రామగిరి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త

మండలంలోని రత్నాపూర్-రాంనగర్ మధ్యలో సిమెంట్ రోడ్డు నిర్మాణంకు సంబంధించిన పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ, ఓసీపీ1 ప్రాజెక్టు అధికారి నలజాల రాధాకృష్ణలతో కలిసి ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వర రావు బుధవారం ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్ళితే ఓసీపీ1 ప్రాజెక్టు విస్తరణలో భాగంగా పర్యావరణ హియరింగ్‌లో ఇచ్చిన తదితర గ్రామాల అభివృద్ధిలో భాగంగా హామీలను యాజమాన్యం ఇచ్చింది. అందులో భాగంగా రేమిడీయేషన్ పథకం ద్వారా ఈనిధులతో 1050మీటర్ల దూరంతో ఉన్న రత్నాపూర్-రాంనగర్ మధ్యలో సిమెంట్ రోడ్డును నిర్మించడంతో పాటు మధ్యలో నాలుగు కల్వర్టులు నిర్మాణం, 50మీటర్ల సైడ్ డ్రైనేజి నిర్మాణమని జీయం టీవి రావు అన్నారు. ఓసీపీ1 ప్రాజెక్టు విస్తరణలో భాగంగా పర్యావరణ హియరింగ్‌లో ఇచ్చిన తదితర గ్రామాల్లో కూడా అనేక నిధులు కేటాయించి అభివృద్ధిని చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో కూడా సంస్థ నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి అధికారులు, వివిధ రాజకీయా నాయకులు గ్రామంలోని ప్రజలు తదితరులున్నారు.



# బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

మంథని - ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్‌ని పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో ముందు జాగ్రత్తగా బ బిజెపి నాయకులు ఆందోళనలు చేపట్టకుండా బుధవారం మంథని పట్టణంలో పోలీసులు వారిని అరెస్టు చేశారు. దీనిలో భాగంగా బిజెపి రాష్ట్రనాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా సునిల్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అద్యక్షుడు ఎంపి బండి సంజయ్‌ను అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయటాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో నిర్వహించే పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అవుతుంటే వాటిని అదుపుచేయలేని ప్రభుత్వం ప్రతిపక్షనాయకులపైన తప్పుడు కేసులు పెడుతుందన్నారు. ప్రభుత్వ అసమర్థతున ఎండగడుతున్న బిజెపి నాయకులపైన తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వం బేషరతుగా బండి సంజయ్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంథనిలో చందుపట్ల సునిల్‌రెడ్డిని గృహనిర్బందం చేయగా బిజెపి నాయకులు పోతరవేన క్రాంతికుమార్, అసెంబీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, బూత్‌స్వశక్తి అబియాన్ ఇంఛార్జీ చిలువేరి సతీష్, రాజేందర్, సబ్బని సంతోష్ తదితరులను అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.






## జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన కరస్పాండెంట్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చింతల శ్రీనివాస్‌ను సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్ 2 కరస్పాండెంట్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, హెడ్ మాస్టర్ శ్రీనివాస్‌లు జిఎం ఛాంబర్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, అభినందనలు తెలియజేశారు. వారి వెంట అధ్యాపకులు పూర్ణ చందర్ తదితరులున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

రామగిరి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త



మండలంలోని ప్రజా పరిషత్ కార్యలయంలో ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్ని ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, అదే విధంగా ముస్త్యాల గ్రామంలో వేడుకల్ని సర్పంచ్ రామగిరి లావణ్యలు వేర్వురుగా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్ళితే బుధవారం 116వ జయంతిని పురస్కరించుకొని ముందుగా ఆయన చిత్రపటానికి ఎంపిపి దేవక్క ప్రజా పరిషత్తు కార్యలయం ఆవరణలో పూలమాలను వేశారు. వేర్వురుగా జరిగిన ఈ జయంతి వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను మనమంతా కలిసి కట్టుగా ముందుకు తీకుసువెళ్ళాలని అన్నారు. అలాగే మహనీయుల చరిత్రను అన్ని వర్గాల వారికి తెలుపుతూ వారి అడుగు జాడల్లో ప్రయాణించే దిశగా కృషి చేయాలన్నారు. ఈక్యాక్రమంలో ప్రజాపరిషత్తు అధికారి రమేష్, తదితర అధికారులు సిబ్బంది, తదితరులున్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌ను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో బుధవారం ఎస్సారెసీ్స కెనాల్‌ను ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. రెండవ పంటకోసం కాలువద్వార నీరు వస్తుండటంతో కాలువకు గండ్లు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా వాటర్‌లెవల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఇ రమేశ్, ఎఇ, సర్పంచ్ కారెంగుల సుధాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**- బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం**

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని మంగళవారం రాత్రి అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం జమ్మికుంటలో ధర్నా, రాస్తారోకో చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గాల పైన పోరాడుతున్న బండిసంజయ్ ని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, ఎందుకు అరెస్టు చేస్తున్నారో కూడా చెప్పకుండా, ఒక పార్లమెంట్ సభ్యుడు అని కూడా చూడకుండా అ ప్రజాస్వామికంగా, అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని కారణంగా పేపర్ లీకేజీలను జరుగుతున్నాయని, విద్యార్థులకు అండగా ఉండి వారికి మనోధైర్యం కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారం కోరకు పోరాడుతున్న బండి సంజయ్ ని అరెస్టు చేసి ప్రశ్నించే వారి గొంతు నొక్కాలని సిఎం



చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులతో బిజెపి ని అడ్డుకోవాలనుకోవడం వారి మూర్ఖత్వమేనని అన్నారు. బండి సంజయ్ కి క్షేమపణ చెప్పి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లపు రవి, దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి, ఇటికల స్వరూప, ఠాగూర్ రాకేష్, మోడం రాజు, కైలాసకోటి గణేష్, శనిగరపు రవి, రామ్, నిరూప రాణి, శ్రీనివాస్, రామస్వామి, రజియా, దేవులపల్లి నవీన్, అన్నపూర్ణ, మహేందర్, పరశురాం, విజయ్, సుధాకర్, రవీందర్, వెంకటేష్, స్వరూప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తాలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్మిక శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి ఎన్నో సేవలు చేయడం జరిగిందని, వీరి జయంతి ఉత్సవాన్ని సమతా దివాస్ గా కూడా పిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగూరి సదయ్య, గూడెపు సారంగపాణి, బుర్ర కుమార్ గౌడ్, ఎండి. సలీం, మొహమ్మద్ సజ్జు, ఎగ్గని శ్రీనివాస్, అశోక్ గౌడ్, మడిపల్లి అశోక్, సలీం పాషా, చిట్యాల శంకర్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**వీణవంక, ప్రభాత వార్త:**



రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ లను బుధవారం అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో వీణవంక మండల కేంద్రంలో బిజెపి నేతలు సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిఎం డౌన్ డౌన్ అంటూ నేతలు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఆదిరెడ్డి, నేతలు నరేష్, వెంకటేష్, సురేందర్ రెడ్డి, రాజమల్లు, తిరుపతి రెడ్డి, చేపూరి రాజు, ఉడుత కుమార్, గోపినాథ్, ప్రశాంత్ పటేల్ తో తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** ఎంపీ బండి సంజయ అరెస్టు నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో మండల బిజెపి నాయకులు బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల బిజెపిశాఖ అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు దేవసాని కృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరీంనగర్ జిల్లా మంచిర్యాల చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సి, ఎస్టి అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు ఎలుక ఆంజనేయులు, జిల్లా ఎస్సి, ఎస్టి సర్పంచుల సంఘం అధ్యక్షులు మేడి అంజయ్య బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు మాతంగి లక్ష్మణ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు



**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయకుండా మల్యాల పోలీసులు ముందస్తుగా మండలంలోని బిజెపి నాయకులను బుధవారం తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, బిజెవైఎం మండల అధ్యక్షులు పిల్లి రాజశేఖర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, ముదిగంటి రాజు రెడ్డి, భూసార మౌనిక్, సాతాల నిఖిల్, కెల్లెటి రమేష్, కందుల వినోద్, కర్భూజ చక్రం గౌడ్, నీలం రవి, కుక్కల మధు, సైదుల, గంగన్న లు ఉన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు భారత రత్న ఇవ్వాలి



**మల్యాల, ప్రభాత వార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు భారత తొలి దళిత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారత రత్న ఇవ్వాలని మల్యాల దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మల్యాల క్రాస్ రోడ్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు దళిత సంఘాల నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మప్పారపు రామస్వామి, తహశీల్ధార్ సుజాత, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్‌లు రాం లింగారెడ్డి, మధుసూదన్ రావు, రైతు సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గయ్య, ఉత్సవ కమిటి చైర్మన్ అనిల్, గౌరవ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్, నాయకులు మేక లక్ష్మణ్, మల్లారెడ్డి, గంగాధర్, నక్క రాజయ్య, బెజ్జంకి నర్సయ్య, గుడిసె రవి, గణేష్, బాబు, అలంకార్, వెంకటస్వామి, అశోక్, రంజీత్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలో బుధవారం దేశ మాజీ ఉప ప్రధాని 116వ జయంతి వేడుకలు చల్లూరు మాజీ ఎంపిటిసి తాండ్ర శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.... ఆయన దళిత జనోద్ధరణకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఆది రెడ్డి, నేతలు నరేష్, రాజమల్లు, కాంగ్రెస్ నేత సాహెబ్ హుస్సేన్ తో పాటు దళిత నేతలు గాజుల రామయ్య, శ్యామ్, భూమయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



గంభీరావుపేట, ప్రభాతవార్త : పరీక్షా పత్రాల లీకేజీని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షా ప్రశ్నా పత్రాల లీకేజీని నిరసిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్నటి వరకు నిరుద్యోగ జీవితాల తోటి ఆటలాడుతూ గ్రూప్-1 సింగరేణి తదితర ఉద్యోగ ప్రశ్నాపత్రాలు లీకేజీ కాగా దానికి కొనసాగింపుగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. పదవ తరగతి పరీక్షా ప్రశ్నాపత్రాలను లీకేజీతో ప్రభుత్వం అసమర్థతను అద్దం పడుతుందని తక్షణం చేతగాని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. రాజీనామా చేయని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఆశించిన విద్యార్థులకు నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం శాపంగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రగల్బాలు పలికిన కేటిఆర్ పరీక్షా పత్రాల లీకేజీపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డిపై కేటిఆర్ వేసిన పరువు నష్టం దావా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేటిఆర్ ప్రైవేటు కార్యదర్శి తిరుపతి సొంత మండలంలో 41 మందికి వందకు పైగా మార్కులు వచ్చాయని తేట తెల్లం అయిందన్నారు. అందుకు నైతిక బాధ్యత వహిస్తూ కేటిఆర్ తన పదవి నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని కోరారు. లేనిపక్షంలో నిరుద్యోగులను సమాయాత్తం చేసి కాంగ్రెస్ పార్టీ కేటీఆర్ తెలంగాణలో ఎక్కడ పర్యటించినా ఆయన పర్యటనను అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు పాపగారి రాజు, లింగన్నపేట గ్రామశాఖ అధ్యక్షుడు జోగు సురేష్, నర్మల గ్రామశాఖ అధ్యక్షుడు ఒరుగంటి నర్సింలు, ఎస్సీ సెల్ మండల అద్యక్షుడు పంతం సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, విఠల్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, మైనారిటీ నాయకులు మొహమ్మద్ తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా బిజెపి నిరసన



వేములవాడ, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అర్ధరాత్రి అక్రమ అరెస్టుకు నిరసనగా వేములవాడ పట్టణ, రూరల్ మండల బిజెపి నేతల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు గొల్లపెల్లి వెంకటేష్, నందగిరి రాహుల్‌గౌడ్, పిన్నింటి హన్మాండ్లు, నామాల శేఖర్, పోతారం నవీన్, చిక్కుడు మల్లేశం, బారాజు కిషన్‌రెడ్డి, కల్లెట్ల నరేష్‌లను వేములవాడ రూరల్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్‌పై అక్రమ కేసులు బనాయించి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. అధికారంలో ఉండి కూడా మొదటి పేపర్ లీకేజీ అయిన తర్వాత కూడా పోలీసులు బందోబస్తు ఎందుకు ఏర్పాటు చేయలేదని లోపలికి ఫోన్ ఎట్లా తీసుకెళ్లారని, ప్రభుత్వాన్ని బండి సంజయ్ నడిపిస్తున్నారా లేక కేసీఆర్ నడిపిస్తున్నారా అనేది ప్రజలు గమనించాలన్నారు. బండి సంజయ్ ప్రభుత్వాన్ని ఎండగడుతున్న తీరును తట్టుకోలేక బురదజల్లే ప్రయత్నంలో భాగంగా తప్పుడు కేసులు పెట్టడాన్ని యావత్ తెలంగాణ యువత ఖండించాలని, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు.

# బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం



**- నియోజకవర్గ కన్వీనర్ సత్తయ్య**

చందుర్తి, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికమని వేములువాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే క్రమంలో బిజెపి నాయకులను బుధవారం అరెస్టు చేసి చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మార్త సత్తయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టు చేసిన బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలని, బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట బాధ్యత వహించాలన్నారు. మొన్నటికి మొన్న టిఎస్‌పిఎస్‌సి లీకేజీ ఘటన మరువకముందే నిన్న పదవ తరగతి పేపర్ లీక్ కావడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంటేనే లీకేజీ ప్యాకేజీ అన్న చందంగా తయారైందన్నారు. నిరుదో ్యగ యువత బతుకుల మీద కొట్టారు. ఇప్పుడు పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు కూడా సరిగ్గా నిర్వహించకపోవడం అంటే అసలు ఏం జరుగుతుందో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. తొందరలోనే మీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. అరెస్టయిన వారిలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పొంశెట్టి రాకేష్, మర్రిగడ్డ ఉపసర్పంచ్ రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు అంబాల శ్రీకాంత్, భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల ఉపాధ్యక్షులు వంకాయల కార్తీక్, కూతురు మహేందర్, సిరికొండ తిరుపతి, మేడిశెట్టి శ్రీహరి, ఐతం వంశీ తదితరులు ఉన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ జీవితం అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిదాయకం



**- ఎంపీపీ పడగల మానస**

తంగళపల్లి, ప్రభాతవార్త : బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పడగల మానస బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ దేశ స్వతంత్ర సమరయో ధుడుగా, మాజీ ప్రధానిగా, దళిత సమాజ అభివృద్ధికోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంఘ సంస్కర్తగా బాబు జగ్జీవన్‌రామ్ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. యువత బాబు జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించి అన్ని కార్యాలయాల్లో జయంతి వేడుకలు జరపడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, ఎంపిటిసి కోడి అంతయ్య, సూపరిండెంట్ విజేందర్‌రెడ్డి, ఎపివో నాగరాజు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జయంతిని పురస్కరించుకొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలువురు పూలమాలవేసి ఆయన చేసే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు దయాకర్‌రావు, కొమిరిశెటి ట లక్ష్మణ్, ఆనందం, నాగారపు దేవేందర్, బండ రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని మండేపల్లిలో నిర్మాణం అవుతున్న దుర్గమ్మ ఆలయానికి జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు జెగ్గాని మల్లేశం యాదవ్ తనవంతుగా రూ.10 వేల విరాళం గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆశీస్సులు మల్లేష్ యాదవ్ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం విరాళం అందించిన జెగ్గాని మల్లేశం యాదవ్‌కు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుస్స లింగం, రాగిపల్లి ప్రతాపరెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేశం యాదవ్, గోగు మల్లేశం యాదవ్, బోనాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సర్పంచ్ గణప శివజ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణప శివజ్యోతి, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గణప మదన్‌రెడ్డి, బుస్స లింగం, రాగిపెల్లి జీవన్‌రెడ్డి, ధర్మారెడ్డి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి ఓటేసినోళ్లను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

- ప్రజల మధ్యలోనే జీవితాన్ని ముగిస్తాం

**కోరుట్ల, ప్రభాతవార్త :** తాను కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తే 4సార్లు గెలుపించారని, నమ్మి ఓటేసినోళ్ల ప్రాణాలను తమ ప్రాణాలు అడ్డువేసి కాపాడుకుంటామని, కంటికి రెప్పలా చూసుకుంటామని కోరుట్ల శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని పీబీ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు కోరుట్ల పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మొదటి సారి ఎమ్మెల్యే టికెట్టు వచ్చినప్పుడు తన కుటుంబ సభ్యులు వ్యతిరేకించారని, కానీ తన కొడుకు సంజయ్ మాత్రం ప్రజలకు సేవాలని తెలుపడంతోనే ఆయన ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తన కొడుకు సంజయ్ తన 25ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో తన వెంట అండగా నిలిచారన్నారు. ఈ ప్రాంతంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు ఏం జరిగిందో, తెలంగాణ వచ్చాకా ఏం జరుగుతుందో ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, 8ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ తీర్చిదిద్దుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. తెలంగాణ కోసం కొట్లాడితే రాష్ట్రం వచ్చిందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలు కేసీఆర్‌కు తెలుసని, ప్రజలకు కష్టాలు రాకుండా ఎంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రజలు కేసీఆర్‌ను ఏ అడుగలేదని, అడగకుండానే రూ. 2వేల పెన్షన్, రైతుబంధు, రైతు బీమా, 24గంటల కరెంట్, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, దళితబంధు వంటి ఎన్నోసంక్షేమ పథకాలు, యాదవులు గొర్రెలు, గంగపుత్రులకు చేపలు వంటి ఎన్నో పథకాలు అందిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం 12వందల సిలేండర్ ధర పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. అన్ని అబద్దాల పార్టీ బీజేపీయని, ప్రశ్నిస్తే ఈడీ, సీబీఐ వంటి వారితో ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంను పడగొట్టేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, ఇదే కోవలో మహారాష్ట్ర, కర్నాటక వంటి రాష్ట్రాల్లో అధికారాన్ని పడగొట్టి చేజిక్కించుకున్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో, కోరుట్ల పట్టణంలో చేయాల్సిన అభివృద్ధి ఏం లేదని, అంతా పూర్తి చేశామన్నారు. కోరుట్లలో వంద పడకల ఆస్పత్రి, రూ. 35లక్షలతో క్యాంప్ ఏరియాల్లో తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి వార్డులో మిషన్ భగీరథలో డ్యామేజ్ అయిన వాటిని రూ.15కోట్ల అన్ని రోడ్లు పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ, కాంగ్రెస్ వంటి రెండు పార్టీలున్నాయని, ఆ పార్టీలు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక దిక్కుమాలిన,



అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఆసరా పెన్షన్‌లు 14కోట్ల 75లక్షలు, ఇరిగేషన్ రూ. 25కోట్ల రిపేర్ పనులు, ఎస్సారెస్పీ ప్రోగ్రాం కింద రూ. 650కోట్ల కెనాల్ పునరుద్ధరణ, మిషన్ కాకతీయ ద్వారా 34కోట్ల 85లక్షలతో 128చెరువులు మరమ్మత్తులు, రూ. 25కోట్లతో 11 చెక్‌డ్యాం ఏర్పాటు, రూ. 6కోట్లతో ట్యాంక్‌బండ్‌లు, రైతుబంధు కింద రూ. 409కోట్లు, రైతు బీమా రూ.38కోట్లు, 18రైతువేదికలకు 3కోట్ల 90లక్షలతో, రూ. 104కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి, మన ఊరు మనబడి కింద రూ. 25కోట్ల 54లక్షలతో 63 పాఠశాల అభివృద్ధి, 12కోట్ల 2లక్షలతో కేసీఆర్ కిట్లు, 30కోట్లతో కోరుట్లలో వంద, మెట్‌పల్లిలో 80పడకల ప్రభుత్వ ఆస్పత్రి అప్‌గ్రేడ్‌లతో ఎన్నో పనులు చేపట్టామన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకులు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఎప్పుడు ఒక మాట చెబుతారని ఆ మాట హనుమంతుడు లేని ఊరు లేదని, కేసీఆర్ సంక్షేమ పథకం లేని ఇల్లు లేదని అంటుంటారన్నారు. సంపదను పేద వాళ్లకు పంచుకున్న కేసీఆర్ గొప్పవాడ, కార్పోరేట్ కంపెనీలకు పంచుతున్న మోదీ గొప్పఅని అడుతున్నారన్నారు. కేసీఆర్ చేసిన రూ. 3లక్షల కోట్ల అప్పుకు లెక్కలు చెబుతానని, మోదీ చేసిన రూ. 5వేల లక్షల కోట్లకు లెక్కలు చెబుతారని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వంతో తెలంగాణ రాష్ట్రానికి చేపట్టిన అభివృద్ధి పనులు చూపాలన్నారు. కేసీఆర్ సాధించిన గొప్పతనం ముందు మోదీ గొప్పకాదని కొనియాడారు. సంక్షేమ పథకాలు తీసుకుంటున్న ప్రజలు గెలిస్తేనే తాము గెలిచినట్లేనన్నారు. తెలంగాణ బతుకు మారాలంటే కేసీఆర్ మరో మారు అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ కోలేటి దామోదర్‌గుప్తా, జడ్పీచైర్మెన్ దావ వసంత, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యూత్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాజాపా నాయకుల ముందస్తు అరెస్ట్

- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ హౌస్ అరెస్ట్
- అక్రమ అరెస్టులను ఖండించిన నాయకులు
- శాంతి భద్రతల కోసమే ముందస్తు అరెస్టులు ఏసిపి గిరి ప్రసాద్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భాజాపా నాయకులను, ముఖ్య కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నట్లు గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర శాఖ అధ్యక్షున్ని అరెస్ట్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు ఆందోళనల నేపథ్యంలో గోదావరిఖని సబ్ డివిజన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొంత మంది నాయకులను అదుపులోకి తీసుకొని సాయంత్రం వ్యక్తిగత జామీనుపై విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రామగుండం మాజీ ఎమ్మెల్యే, భాజాపా రాష్ట్ర స్థాయి నాయకులు సోమారపు సత్యనారాయణ గృహ నిర్బంధం చేశామని, ఇందువల్ల ఎవరికీ ఏ విధమైన అసౌకర్యం కలుగలేదని భావిస్తున్న ఆయన తెలిపారు.

**భాజాపా అధ్యక్షులు అరెస్ట్ పట్ల ఖండన...** ఇది ఇలా ఉండగా ముందస్తు అరెస్టుల పేరుతో తమను అక్రమంగా అరెస్ట్ చేసి పొద్దంతా నిర్బంధంలో ఉంచారని భాజాపా రామగుండం మున్సిపల్ ఏరియా అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ ఆరోపించారు. తమ పార్టీకి చెందిన రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్‌ను అరెస్ట్ చేయడమే అక్రమమని, తాము ఖండిస్తుంటే రాష్ట్రంలోని అన్ని నగరాలలో, పట్టణాలలోని భాజాపా నాయకులను అరెస్ట్ చేయడమేమిటని ఆయన అన్నారు. ఒక ఎంపీని జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షునికి కనీస మర్యాద ఇవ్వకుండా నిరంకుశంగా వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకొని ఏదైనా సాధించొచ్చు అనుకుంటున్నా అటువంటి ఈ కెసిఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని, అనేకర రకాలుగా రాష్ట్రంలో అవినీతికి ఈ కెసిఆర్ కుటుంబం, నేడు హరీష్ రావు రూపంలో ప్రాజెక్ట్‌లో అవినీతి చేస్తూ కొడుకు కెటిఆర్ ప్రశ్నా ప్రతాలు లీక్ చేస్తూ అవినీతి చేస్తూ బిడ్డ కవితను తెలంగాణ రాష్ట్రంలో అవినీతి చాలదన్నట్లు ఢిల్లీ కేంద్రంగా లిక్కర్‌స్కాంతో వేలాది కోట్ల రూపాయల సంపాదన ధ్యేయంగా అవినీతికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అరెస్టయిన వారిలో బిజెపి కార్పోరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, జిల్లా మాజీ కార్యదర్శి సాదుల రాంబాబు, మల్యాపూర్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి పల్లికొండ నర్సింగ్, ఓబిసి మోర్చ జిల్లా అధికార ప్రతినిధి సిలివేరి ఆంజనేయులు, బిసి మోర్చ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బండి అనిల్, మేకల శ్రీనివాస్ ఉన్నారు.

# కొండాపూర్ ప్రభుత్వ బడికి 50 ఏళ్ళ వార్షికోత్సవ సంబరాలు

- ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 50 ఏళ్ళ వార్షికోత్సవ సంబరాలు మంగళవారం రోజున అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యా శాఖాధికారి జనార్దన్‌రావు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు నిర్వహించుకోవడం పండుగ వాతావరణాన్ని తలపిస్తుందని, విద్యార్థుల్లో ముఖ్యంగా పఠనాసక్తి పెంపొందించాలని, ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థులను పాఠశాలకు రెగ్యులర్‌గా వచ్చే విధంగా, ఆసక్తి కలిగించే అభ్యాసన కృత్యాలను నేర్పించాలని అన్నారు. అనంతరం విద్యాధికారిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. 50ఏళ్ళు నిండిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించుకోవడం ఆనందంగా ఉన్నదని, ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవటానికి గ్రామం, మండలం లోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు కోరారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వార్షికోత్సవ సంబరాల నిర్వహణలో, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపులో గ్రామస్థుల సహకారం, సర్పంచ్, పాలకవర్గం, విద్యాకమిటీ ప్రోత్సాహం ఎంతో ఉన్నదని, విద్యా బోధన నిమిత్తం విద్యావాలంటీర్ల వేతనం కోసం సర్పంచ్‌కు ప్రతి నెల ప్రభుత్వం ఇచ్చే గౌరవ



వేతనాన్ని కూడా నెల నెల ఇవ్వడం సంతోషంగా ఉన్నదని ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దపల్లి భవాని-అరుణ్‌కుమార్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఎస్సై సామల రాజేష్, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మార్క రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు దుబ్బాక బాల్‌రెడ్డి, సుందరగిరి జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, పంచాయితీ వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. కార్పోరేట్ స్కూల్ వార్షికోత్సవాన్ని తలిపించే విధంగా కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.

# మత్స్య కార్మికుల హక్కులు సాధిద్దాం

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు పుస్తెం శ్రీనివాస్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వం మత్స్య కార్మికుల హక్కులను అమలు చేయాలని ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు పుస్తెం శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మత్స్య కార్మికుల హక్కుల సాధనకై నాలుగు అజెండాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి మహిళా విభాగం అధ్యక్షురాలుగా సింగర్ బండి రమాదేవిని నియమించినట్లు ఉమ్మడి కరీంనగర్ మహిళా విభాగం అధ్యక్షురాలు కరుపాకల సరోజ ప్రకటించారు. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. తనపై నమ్మకంతో నియమించిన అధ్యక్షులు పుస్తెం శ్రీనివాస్, కరుపాకల సరోజలకు, సహకరించిన బిసి సంక్షేమ



సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సిరివేన స్వప్నలకు రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో శాతాజేశం, కొలిపాక లక్ష్మి నర్సయ్య, పసెడ్ల శ్రీనివాస్, పోతరవేన క్రాంతి కుమార్, కరుపాకల రమేష్, కందుల ఉదయ్ కుమార్, నసర్సయ్య, సాగర్, బండి శ్రీనివాస్, అనవేన సది తదితరులున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో, జమ్మికుంట జడ్‌పిటిసి కార్యాలయంలో జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ఆధ్వర్యంలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం లు మాట్లాడుతూ.... బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ తొలి ఉప ప్రధానిగా, దళిత సామాజిక వర్గాల కోసం ఎంతగానో కృషి చేశారని వారు కొనియాడారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన సందర్భంలో భారతదేశంలో హరిత విప్లవానికి నాంది పలికిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. స్వతంత్య్ర సమరంలో జగ్జీవన్ రామ్ ఎనలేని పోరాటం చేశారని వారు గుర్తు చేశారు. 30 ఏళ్ళుగా పార్లమెంటరీగా పనిచేసిన గొప్ప రాజనీతి జ్ఞానుడని వారు గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో కుల వివక్షకులకు గురికావడం జరిగిందని వారు గుర్తు చేశారు. సమాజంలో అంటరానితనం నిర్మూలన కేవలం చదువు మాత్రమే నిర్మూలన చేస్తుందని గట్టిగా వాదించిన వ్యక్తుల్లో ఆయన ఒకరిని వారు తెలిపారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉద్యమాలు చేసిన చరిత్ర వారికి ఉందని తెలిపారు. భారత దేశ మొట్టమొదటి కార్మికశాఖ మంత్రిగా పనిచేసి కార్మికుల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప నాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాతకాల రమేష్, దేశిని రాధ సదానందం, గాజుల భాస్కర్, పైడిపల్లి రవీందర్, దయ్యాల శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైస మహేందర్, అనిల్, శ్రీకాంత్, క్రాంతి, కుమార్, శ్రీరామ్ రోహిత్, ప్రీతం, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

పెగడపల్లి - (ప్రభాతవార్త :
మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం అంబేద్కర్ జయంతి ఉత్సహ కమిటి అధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సహకమిటి చైర్మన్ ఉప్పులేటి నరేష్, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఈరెల్లి శంకర్, గోలి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యేసురత్నం, నాయకులు బుర్ర రాములుగౌడ్, సంది మల్లారెడ్డి, జానీ పాషా, పొనగంటిటి రాజయ్య, ఆత్మకూరి లక్ష్మణ్, బొమ్మెన స్వామి, శ్రీరామ్ అంజయ్య, మహేందర్, అంజిబాబు, సురేష్, సంజీవ్,



రాములుగౌడ్, సంది మల్లారెడ్డి, జానీ పాషా, తిరుపతి, విష్ణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడి,సంజయ్ దిష్టి బొమ్మ దహనం

పెగడపల్లి - (ప్రభాతవార్త :
ప్రధాన మంత్రి నరేంద్రమోడి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టి బొమ్మలను బిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ పేపర్ లికేజీలో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని దినికి నిరసనగా దిష్టి బొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఉప్పులంచ లక్ష్మణ్, నెరువట్ల బాబుస్వామి, నాయకులు గోలి సురేందర్ రెడ్డి, అండె వెంకటేశం, మడిగల తిరుపతి, ఐరుగురాల అజేయ్,



షేక్ షకీల్, కుంటాల శ్రీనివాస్, రమేష్, విరేశం, శంకర్, లచ్చయ్య, యేసురత్నం, రాజేశం, శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మీనారయణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

కోరుట్ల, (ప్రభాతవార్త
పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను స్థానిక మున్సిపల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన సంఘ సంస్కర్త, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అట్టడుగు వర్గాల అభివృద్ధికోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి జగ్జీవన్‌రామ్‌యని కొనిడయారు. దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని, దళితుల అభ్యున్నతికి రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జువ్వాడి కృష్ణారావు, స్థానిక సి. ప్రభాకర్ భవన్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ వైస్



చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, ఏఐటీయూసీ నాయకులు సుతారి రాములు, రాచకొండ పెద్ద దేవయ్య, చెన్న విశ్వనాథం, శ్రీనివాస్, రాధ, లతలతో పాటూ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వాదంతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న జడ్పీ చైర్మన్

మంథని - (ప్రభాతవార్త
బహుజన వాదంతో ప్రజలను మభ్యపెట్టి మహనీయుల విగ్రహాల పేరుతో నీచరాజకీయాలు చేస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధును మంథని నియోజకవర్గం ప్రజలు నమ్మెపరిస్థితుల్లో ఎవరూ లేరని రాజకీయ భవిష్యత్తు లేదని తెలిసి బహుజనవాదంతో ప్రజల ముందుకు వస్తున్నాడని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్ పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనుడుని మంథని ఎమ్మెల్యేగా ప్రజలు ఒకసారి అవకాశం ఇస్తే హత్యలు దాడులు చేసి నియోజకవర్గం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన చరిత్ర పుట్ట మధుది అన్నారు. అణగారిన వర్గాలపైన దాడులు చేస్తూ మహనీయుల విగ్రహాలు పెట్టి సమాజాన్ని మేలుకొలుపుతున్నానని అనుకోవటం అవివేకమన్నారు. సూరయ్యపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఏకలవ్యుని విగ్రహం అవిష్కరణలో దివంగత సీ ్పకర్ శ్రీపాదరావు, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును జడ్పీ చైర్మన్ అనుచిత వాఖ్యలు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత 40సంవత్సరాల్లో మంథని నియోజకవర్గంలో తండ్రి, కొడుకుల హయాంలో అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. 40సంవత్సరాలు ప్రజలచేత ఎన్నుకోబడ్డవారు గొప్పవారా లేక 4సంవత్సరాలకే ప్రజలచేత తిరస్కరింపబడిన వారు గొప్పవారా తేల్చుకోవాలన్నారు. పుట్ట మదును ఆనాడు పోలీసులు ఎన్‌కౌంటర్ చేయాలని చూస్తే స్వర్గీయ శ్రీపాదరావు కాపాడిన విషయం నిజంకాదా అని ఆయన అన్నారు. వందల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేసిన చరిత్ర దుద్దిళ్ల కుటుంబం కాగా పేదలను భయభ్రాంతులకు గురిచేసి వందల ఎకరాల భూములు కొనుగోలుచేసి ఫాంహౌజ్‌లు కట్టుకున్న చరిత్ర నీదని ఆయన అన్నారు. మంథనిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే



శ్రీధర్‌బాబు ఏనాడు అడ్డుకోలేదని ఇక్కడ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో శ్రీధర్‌బాబుది కీలకపాత్ర ఉందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ హాయంలో నిర్మిస్తే ఇక్కడి రైతాంగం కోసం 2టిఎంసి నీటిని తీసుకవచ్చి రైతులను అభివృద్ధి చేసిన ఘనత తమ నాయకుడు శ్రీధర్‌బాబుకు దక్కుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టపోతున్న రైతాంగానికి నేటికి పరిహారం ఇప్పించలేని నాయకత్వం మీదన్నారు. స్వర్గీయ స్పీకర్ శ్రీపాదరావును మరోసారి విమర్శిస్తే మీతల్లిడి పుట్ట రాజలింగు చరిత్రను ప్రజల ముందు పెడుతామని ఆయన అన్నారు. సూరయ్యపల్లి గ్రామ శివారులో అనుమతి లేని ఏకలవ్యుని విగ్రహాన్ని పెట్టి దానిని బహుజన వాదంలో అవిష్కరించి ప్రజల మధ్య చిచ్చుపెట్టించాడని అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రాంతంలో ఏకలవ్యుని విగ్రహం పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. తమ నాయకులపైన తప్పుడు విమర్శలు మరోసారి చేస్తే తగివిధంగా బుద్ధిచెపుతామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేశ్, కాంగ్రెస్ నాయకులు లైశెట్టి రాజు, మాసిరెడ్డి రాజిరెడ్డి, మంథని శ్రీనివాస్, పేరవేన లింగయ్య, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల టౌన్, (ప్రభాతవార్త



పట్టణంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ పీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన తిరుమల బాలగంగాధర్, కోటగిరి శ్రీనివాస్, పోతుగంటి వేణుగోపాల్, తాటికొండ సత్య ం తల్లిలు ఇటీవల పలు కారనలతో మృతి చెందారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు వాసం అజయ్‌లున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల పంపిణీ

మంథని రూరల్ - (ప్రభాతవార్త



మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో మెండె మల్లమ్మ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో విజేతలకు బుధవారం మంథని నియోజకవర్గం టిడిపి ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు అందజేశారు. నాలుగురోజుల నుండి జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంటులో కాకర్లపల్లి గ్రామానికి చెందిన సైలెంట్ కిల్లర్ టీం విజేతగా నిలువగా వారికి రూ.10,116నగదు బహుమతితో పాటు షీల్డును జట్టు కెప్టెన్ ఆకుల సాయికి అందించారు. రన్నర్ అటాక్ టీం జట్టుకు రూ.5,016 నగదుతో పాటు షీల్డులను జట్టుకెప్టెన్ పైడాకుల హరీష్‌కు అందించారు. అదేవిధంగా బ్యాటింగ్‌లో అత ్యంత ప్రతిభ కనభర్చిన ఎనగందుల వెంకటేష్, మెండె సాయికుమార్‌లకు రూ.1000ప్రైజ్ మనినీ మాజీ సర్పంచ్ కొత్తకొండ భగవంతరావు, కవ్వాజీ మోహన్‌రావు అందించారు. అనంతరం క్రీడాకారులకు, గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య, పసకంటి శ్రీధర్, కన్నెబోయిన ఓదెలు, ఆకుల మల్లయ్య, తన్నీరు లక్ష్మణ్, బడుగు మహేశ్, భాస్కర్, శంకరయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రాం కృషి మరువలేనిది

మంథని - (ప్రభాతవార్త
అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రాం చేసిన కృషి మరువలేనిదని అనాటి మహనీయుల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా



పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం దేశ తొలి ఉపప్రధాని జగ్జీవన్‌రాం ఎంతో సేవచేశాడని ఆయన కొనియాడారు. మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియాలన్నారు పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులు చేసిన సేవలు ఆయన గుర్తు చేశారు. మంథని నియోజకవర్గం ప్రజలకు మహనీయుల చరిత్ర తెలియచెప్పాలనే సంకల్పంతోనే మంథనిలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. మహనీయుల స్ఫూర్తితో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథని నియోజకవర్గాని ఎంతో సేవ చేశానని అనేక మంది నిరుద్యోగులకు ఉపాధిమార్గాన్ని చూపెట్టడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తుందన్నారు. మహనీయుల ఆశయసాధనకోసం తాను నిరంతరం కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిపి కొండ శంకర్, నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, శంకర్‌లాల్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**- బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకొని వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌లతో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి , సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు అందాలని, ఆ దిశగా డాక్టర్‌బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. మహనీయుల ఒక వర్గానికి చెందిన వారిగా అపోహలు ప్రజలలో ఉన్నాయని, సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులను ఒక వర్గానికి పరిమితం చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. బాబుజగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాల నుంచి మనమంతా స్ఫూర్తి పొంది మంచి సమాజం రూపొందించే దిశలో ప్రయాణం సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్దపలి ఆర్డీఓ వెంకట మాధవ రావు, టిజిఓ ప్రెసిడెంట్, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ తూము రవీందర్, టిఎన్‌జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నాగలైశ్వర్, ఎస్సీ, బిసి, ఎస్టీ సంఘం, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని మహారాష్ట్రలోని రాయిగడ్ ఆలీబాగ్ జిల్లా పాన్వెల్ డివిజన్ సీనియర్ సివిల్ జడ్జి గున్నాళ్ అనిల్ రామకృష్ణ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన వారు ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో ఆశీర్వచనం గావించి స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

# ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**- నివాళులర్పించిన జిల్లా ఎస్పీ భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దివంగత మాజీ ఉప ప్రధాని శ్రీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116వ జయంతిని పురస్కరించుకొని బుధవారం జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఫోటోకు పుష్పాంజలితో నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత అని ఆయన దేశానికి చేసిన సేవలను మరొకసారి స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది డా. బాబు జగ్జీవన్ రామ్ నివాళులర్పించారు.

# ఓవర్ బర్డెన్ తొలగింపుపై వీడియో కాన్ఫరెన్స్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేని ఓవర్ బర్డెన్ తొలగింపుపై సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్జీ 2 నుంచి జిఎం ఎ.మనోహర్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంస్థకు, గుత్తేదారులకు కేటాయించిన ఓబి తొలగింపు లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఓబి మెటిరియల్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని, యంత్రాలను పూర్తిగా వినియోగించాలని, తదితర విషయాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఆర్జీ 2 ఏరియాలో ఏప్రిల్ మాసంలో కంపెనీ యంత్రాల ద్వారా కేటాయిచిన 21.60లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగింపునకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అలాగే గుత్తే దారుకు కేటాయించిన 28.55లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగింపునకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిఎం డైరెక్టర్ల్‌కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఓసిపి 3 గని మెనేజర్ డి.రమేష్, సర్వే అధికారి నర్సింగ రావు తదితరులున్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

**- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. బుధవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందు నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, సమతా సైనికదళ్ జిల్లా నాయకులు రాజు, దళిత జెఏసి నాయకులు చంద్రశేఖర్ లతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడని, పోరాట యోధుడని, గొప్ప సంఘ సంస్కర్తని, గొప్ప రాజకీయ వేత్తని కొనియాడారు. కేంద్రం మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా వారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ మాకు బలం.... కార్యకర్తలే బలగం

**- నన్ను ఒక్కసారి గెలిపించండి.... అభివృద్ధికి వేయికోట్లు తెస్తా**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి**



**వీణవంక, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ యే మాకు బలమని, బిఆర్ఎస్ కార్యకర్తలు బలగమని రాబోయే ఎన్నికల్లో నన్ను ఒక్కసారిగా ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి వేయి కోట్లు తెస్తానని కార్యకర్తలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర అధిష్టానం ఆదేశానుసారం వీణవంక మండలంలో చల్లూరు పరిధిలోని మామిడాలపల్లి, ఎలబాక నుండి మొదలుకోని శ్రీరాముల పేట వరకు 13 గ్రామాల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని చల్లూరు స్వర్ణలత ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తో పాటు జడ్‌పి చైర్మన్ కనుమల్ల విజయ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... కార్యకర్తలను మనోభావాలను తెలుసుకోవడానికి ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నమని తెలిపారు. కొద్ది నెలల్లోనే ఎన్నికలు రాబోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తిరిగి వివరించాలని కోరారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కోటి మూడు లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నామని, వీరందరికి కోట్ల రూపాయలు కేసీఆర్ భీమా చెల్లించి భరోసా కల్పిస్తున్నదని వివరించారు. ఎంపి సంజయ్, ఎమ్మెల్యే ఈటల లు నియోజకవర్గంలో పైసా పని చేయలేదని దుయ్యబట్టారు. నాకు సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ తో పాటు విప్ హోదా ఇచ్చి గౌరవించాడు. కానీ మన నియోజకవర్గం సిరిసిల్ల, సిద్దిపేట వలె ఈటల అభివృద్ధి చేయలేదని, వాటిలో పోటి పడాలంటే మీరంతా కేసీఆర్, కేటిఆర్ లై నన్నుకోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. మంత్రిగా వేయి కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేసీఆర్ ను మనమంతా మరోసారి గెలిపించే బాధత్య మనందరిపై ఉందన్నారు.

**జగ్జీవన్ రామ్ కు నివాళి.....** చల్లూరులో జరిగిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కంచుకుని విప్ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, జడ్‌పి చైర్మన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ తో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు సంజీవ రెడ్డి, ఎంపిటిసి లఫోరం అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచులు జ్యోతిరమేష్, సుజాత కిషన్ రెడ్డి, కాంతా రెడ్డి, కోమల్ రెడ్డి, సునీతా మల్లారెడ్డి, నీల కుమార్, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ తో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



